Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 191 | హైదరాబాద్ | గురువారం 04 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## రాష్ట్రంలో 2 హైవేల విస్తరణ

### కేంద్ర క్యాబినెట్ ఆమోదం

- ఆర్మూర్- జగిత్యాల -కరీంనగర్ జాతీయ రహదారుల విస్తరణకు
- గ్రీన్ సిగ్నల్ 190కి.మీ మేర 4వరుసలతో నిర్మాణం

హైదరాబాద్, జూన్ 3: తెలంగాణ పారిశ్రామిక, రవా ణా రంగాల అభివృద్ధికి ఊతమిచ్చేలా కేంద్ర ప్రభుత్వం రహదారి ప్రాజెక్టులను ప్రకటించింది. రాష్ట్రంలోని నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల మీదుగా వెళ్లే మొత్తం 190.76 కిలోమీటర్ల పొడవైన రెండు ముఖ్యమైన జాతీయ రహదారుల విస్తరణకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టును మొత్తం మూడు వర్క్ ప్యాకేజీలుగా విభజించారు. ప్రస్తుతం ఈ మార్గాల్లో విపరీతమైన ట్రాఫిక్ జామ్స్ అవుతుండటంతో, గంటకు వంద కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా, జనాభా ఎక్కువగా

- మిగతా 2వ పేజీలో

# మళ్లీ.. సెంటిమెంట్!

### సంబురాల వేళ రగలిన తెలంగాణం

- ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యలతో మొదలు
- అగ్నికి ఆజ్యం పోసిన పవన్ ప్రెస్‌మీట్
- నేరుగా మాట్లాడని బీఆర్ఎస్ నేతలు
- జీహెచ్ఎంసీ ఎన్నికల కోసమేనా?




(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ఎన్నో పోరాటాలు.. ఎందరో త్యాగాల పునాదులపై తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయి 12 ఏళ్ల సంబురాలు జరుపుకుంటున్న వేళ మరోసారి ప్రాంతీయ సెంటిమెంట్ తెరపైకి వచ్చింది. తెలంగాణ నీ అయ్య జాగిరా అంటు ఒకరు.. అవును బరాబర్ మా అయ్య జాగిరే అంటూ మరొకరు బాణాలు ఎక్కుపెట్టడం వరకు పరిస్థితి రావడం వెనుక గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలే కారణమని వాదన బలంగా వినిపిస్తోంది. ప్రొఫెసర్ నాగేశ్వర్ ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై చేసిన విశ్లేషణలతో మొదలైన ఈ వివాదం, ఇప్పుడు అనూహ్యంగా తెలంగాణ ఆత్మగౌరవ పోరాటంగా మార్చే ప్రయత్నం జరుగుతోంది. ముఖ్యంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, సీఎం చంద్రబాబులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న ఈ పరిణామాలు రాబోయే ఎన్నికల కోసం సిద్ధం చేస్తున్న పొలిటికల్ గ్రౌండ్‌లా కనిపిస్తున్నాయి.

#### విమర్శలు.. ప్రతివిమర్శలు..

ప్రొఫెసర్ నాగేశ్వర్ ఏపీ రాజకీయాల గురించి చేసిన వ్యాఖ్యల వెనుక ఏమున్నా.. ఏపీ డిప్యూటీ సీఎం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజును ఎంచుకుని మరీ తెలంగాణ గడ్డపై సమరశంకం పూరించారు. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో, ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు. దీనికి మంత్రి పొన్నం ప్రభాకర్ సహా టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ గట్టి కౌంటరే ఇచ్చారు. దీనిని తెలంగాణలో ఒక వర్గం నేతలు దీనిని తెలంగాణపై దాడిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. ఏపీ నేతలు తెలంగాణ వ్యక్తులను గౌరవించడం లేదనే భావనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం ద్వారా మళ్లీ పాత సెంటిమెంట్‌ను రగిలించవచ్చని కొన్ని రాజకీయ శక్తులు భావిస్తున్నాయి. ప్రజల్లో ఇంతకాలం నిద్రణదశలో ఉన్న తెలంగాణ సెంటిమెంట్ మళ్లీ రగులుకునేలా ఈ వ్యవహారం కొనసాగింది.

#### సోషల్‌మీడియాలో బీఆర్ఎస్ హల్‌చల్

బీఆర్ఎస్ పార్టీకి చెందిన అగ్రనేతలు ఈ వివాదంపై నేరుగా మాట్లాడకపోయినా..

- మిగతా 2వ పేజీలో

> ఏపీ నేతలు తెలంగాణ వ్యక్తులను గౌరవించడం లేదనే భావనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం ద్వారా మళ్లీ పాత సెంటిమెంట్‌ను రగిలించవచ్చని కొన్ని రాజకీయ శక్తులు భావిస్తున్నాయి. ప్రజల్లో ఇంతకాలం నిద్రణదశలో ఉన్న తెలంగాణ సెంటిమెంట్ మళ్లీ రగులుకునేలా ఈ వ్యవహారం కొనసాగింది.



## రెండు ముక్కలైన దీదీ పార్టీ

- బెంగాల్ తృణమూల్ కాంగ్రెస్‌లో అతిపెద్ద చీలిక
- తిరుగుబాటు వర్గానికి శాసనసభాపక్షంగా గుర్తింపు
- టీఎంసీ శాసనసభాపక్ష నేతగా రితబ్రత బెనర్జీ
- 80 మంది ఎమ్మెల్యేలకు 58 మంది మద్దతు
- మద్దతు లేఖను స్పీకర్‌కు అందజేసిన రితబ్రత వర్గం
- తగిన సంఖ్యా బలం ఉండడంతో తప్పిన వేటు
- ఇప్పటికీ మమతా బెనర్జీయే మా అధినేత
- ఆమె మాకు ప్రధాన సలహాదారుగా వ్యవహరించాలి.. తిరుగుబాటు ఎమ్మెల్యేల విజ్ఞప్తి

- 2లో



## కర్ణాటక పీఠంపై డీకే

- ముఖ్యమంత్రిగా శివకుమార్‌తో ప్రమాణం చేయించిన గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్
- డిప్యూటీ సీఎంగా పరమేశ్వరతో సహా మరో 13 మంది మంత్రులు.. లోక్‌భవన్‌లో వేడుక
- క్యాబినెట్‌లోకి సిద్ధరామయ్య, మల్లికార్జున ఖర్గే కుమారులు యతీంద్ర, ప్రియాంక్
- కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జునఖర్గే, రాహుల్ గాంధీ, పలువురు సీఎంలు హాజరు

- 2లో



# ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం

### హోటల్‌లో చెలరేగిన మంటలు

### 21 మంది దుర్మరణం

- మృతుల్లో 11 మంది విదేశీయులు
- మరో 35 మందికి తీవ్ర గాయాలు..
- 19 మంది పరిస్థితి ఆందోళనకరం
- విదేశాల నుంచి వైద్యం కోసం వచ్చిన వారే

2లో



# కాంగ్రెస్ పాలన డిజాస్టర్

### తెలంగాణకు మొదటి శత్రువు ఆ పార్టీనే

- రాష్ట్రంలో మోదీ, రేవంత్ జోడీ ప్రభుత్వం.. తెలంగాణ ఓజీ.. కేసీఆర్
- పవన్ కల్యాణ్ గుర్తుపెట్టుకో.. తెలంగాణ ఇక్కడి భూమిపుత్రుల జాగీరే
- 'మీట్ ది ప్రెస్'లో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



హైదరాబాద్, జూన్ 03 (ప్రజాతీర్పు):

"తొమ్మిదిన్నరేళ్ల భారాస పాలనలో అద్భుతమైన ప్రగతి సాధించిన తెలంగాణ.. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో తిరోగమనంలో నడుస్తోంది. పాలన చేతకాని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. గత ప్రభుత్వంపై నెపం నెడుతున్నారు. ఈ ప్రభుత్వ నినాదమే రైజింగ్.. పాలన మాత్రం డిజాస్టర్. దశాబ్దాల తరబడి తెలంగాణకు మొదటి శత్రువు కాంగ్రెస్సే. తెలంగాణవాదులపై తుపాకులు ఎక్కుపెట్టి చంపింది.. వందల మంది తెలంగాణ బిడ్డల ప్రాణాలను బలిగొన్నది.. చివరకు తెలంగాణ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించిన రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసింది కూడా ఆ పార్టీనే" అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధ్వజమెత్తారు. పవన్ కల్యాణ్ సినిమా 'ఓజీ'ని ప్రస్తావిస్తూ.. 'తెలంగాణ ఓజీ.. కేసీఆర్. రాష్ట్రాన్ని రక్షణ కవచంలా ఆయన కాపాడుకుంటారు. ఎప్పుడు రావాలో ఆయనకు బాగా తెలుసు' అని తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. "రైతన్నలకు ఉచిత విద్యుత్ అందించడానికి సీఎం రేవంత్‌రెడ్డి

- మిగతా 2వ పేజీలో



## 75 లక్షల టన్నుల దిశగా ధాన్యం సేకరణ

- వర్షాలకు ముందే కొనుగోళ్లు పూర్తి చేయాలి: మంత్రి ఉత్తమ్
- హమాలీలకు వేతనాల పెంపు సహా సంక్షేమ చర్యలు

హైదరాబాద్, జూన్ 03 (ప్రజాతీర్పు):

రబీ ధాన్యం కొనుగోళ్లలో గతేడాది 74.2 లక్షల టన్నుల రికార్డును ఈసారి అధిగమిస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం

- మిగతా 2వ పేజీలో



## మా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వండి

### జర్మనీ ప్రతినిధి బృందాన్ని కోరిన సీఎం రేవంత్‌రెడ్డి

- తెలంగాణ-జర్మనీలోని తురింగియా రాష్ట్రం మధ్య ఎంఓయూ

హైదరాబాద్, జూన్ 03 (ప్రజాతీర్పు):

పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టుగా తెలంగాణ యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని, ఇందులో భాగంగానే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని స్థాపించామని, ఐటీఐలను అత్యాధునిక సాంకేతిక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. జర్మనీలోని తురింగియా రాష్ట్ర మినిస్టర్ ప్రెసిడెంట్ (ముఖ్యమంత్రి) మారియో వొయిక్ట్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన ఈ భేటీలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, డాక్టర్ వివేక్ వెంకటస్వామి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లు, లైఫ్ సైన్సెస్ రంగాల్లో పరస్పర సహకారం కోసం తెలంగాణ ప్రభుత్వం.. తురింగియా రాష్ట్ర ప్రభుత్వం మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ)

## మా యువతకు
# నైపుణ్య శిక్షణ ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

కుదిరింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలకు అవసరమైన నైపుణ్యాలతో తెలంగాణ యువతను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం మా స్కిల్స్ వర్సిటీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీలు), పాలిటెక్నిక్ కళాశాలల్లో బోధన విధానాలను మార్చేందుకు తురింగియా సహకారం అందించాలి. తెలంగాణ యువతకు జర్మన్ భాషా పరిజ్ఞానం నేర్పేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి" అని కోరారు. మారియో వొయిక్ట్ స్పందిస్తూ.. తెలంగాణ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు రూపొందించేందుకు తమ పరిశ్రమలు, విద్యాసంస్థలు సంసిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జర్మనీలోని సెమీ కండక్టర్ కంపెనీల బృందాన్ని తెలంగాణకు పంపేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇక్కడి అవకాశాలను పరిశీలించి పెట్టుబడులపై చర్చలు జరుపుతామన్నారు. ఈ ప్రతిపాదనను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్వాగతించారు. మంత్రి వివేక్ మాట్లాడుతూ.. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్) ద్వారా ఇప్పటికే జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా సాగుతున్నాయని తెలిపారు.

### తెలంగాణ, జర్మనీల మధ్య ప్రత్యేక సమన్వయ బృందం

జర్మనీ, తెలంగాణల మధ్య బలమైన భాగస్వామ్యంతో గొప్ప ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక రంగాల్లో కొత్త అవకాశాల కోసం తెలంగాణ, జర్మనీల మధ్య ప్రత్యేక సమన్వయ బృందాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. జర్మనీలోని తురింగియా రాష్ట్రానికి చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం బుధవారం సచివాలయంలో మంత్రి వివేక్‌తో సమావేశమైంది. ఈ బృందంలో తురింగియా రాష్ట్ర మినిస్టర్ ప్రెసిడెంట్ (ముఖ్యమంత్రి) మారియో వొయిక్ట్, కార్మికశాఖ మంత్రి కేథరినా షెంక్, కార్యదర్శులు సుకర్ట్, డాక్టర్ టెయిచర్ట్, పారిశ్రామికవేత్తలు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## రాష్ట్రంలో 2 హైవేల విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న ప్రాంతాల్లో బైపాస్ రోడ్లు, ఓపెన్ టోలింగ్ విధానంతో ఈ సరికొత్త నాలుగు -లేన్ల హైవేలను నిర్మించనున్నారు. ఈ కారిడార్ల నిర్మాణం పూర్తయితే ప్రయాణికులకు, సరుకు రవాణా వాహనాలకు పెద్ద ఉపశమనం లభించనుంది. ఆర్మూర్- జగిత్యాల- మంచిర్యాల హైవే (ఎన్‌హెచ్ 63) విస్తరణకు ఆమోదం తెలిపింది. హైబ్రిడ్ యాన్యూటీ విధానంలో విస్తరణకు అంగీకారం తెలిపింది. జగిత్యాల- జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 563) విస్తరణకు కూడా క్యాబినెట్ ఆమోదం లభించింది. ఈ జాతీయ రహదారిని బీవోటీ పద్ధతిలో నిర్మించనున్నారు. ఇందుకోసం రూ.7,597 కోట్లు ఖర్చుచేయనున్నారు.

## 75 లక్షల టన్నుల దిశగా ధాన్యం సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 70.06 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించామని, మరో 4.95 లక్షల టన్నులు సేకరించాల్సి ఉందన్నారు. రబీ ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. వర్షాలకు ముందే కొనుగోళ్లను పూర్తి చేయాలని అధికారుల్ని ఆదేశించారు. ముఖ్యంగా నిజామాబాద్, నిర్మల్, నాగర్‌కర్నూల్, వనపర్తి, వికారాబాద్ జిల్లాల్లో మరో 10 రోజుల పాటు ధాన్యం రాక కొనసాగనుందన్నారు. ఈ జిల్లాలపై దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. వర్షాలతో ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు. "గిడ్డంగుల కొరత ఉంటే వెంటనే అదనపు నిల్వ కేంద్రాలను గుర్తించి వినియోగంలోకి తీసుకురావాలి. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) తరలింపు, నిల్వ ప్రక్రియలను వేగవంతం చేసి కొత్తగా వచ్చే ధాన్యాన్ని సజావుగా సేకరించేలా చర్యలు తీసుకోవాలి' అని అధికారుల్ని ఆదేశించారు. 'కొనుగోలు కేంద్రాల్లో పనిచేస్తున్న హమాలీలు, స్వీపర్లు, ఇతర సిబ్బంది సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. 3,000-3,120 మంది హమాలీలు, స్వీపర్లు పనిచేస్తున్నారు. వారి వేతనాలను పెంచాలి. మరింత మెరుగైన సంక్షేమ చర్యల్ని వారికి అందించాలి. విధి నిర్వహణలో ప్రమాదాలు, అనుకోని ఘటనల నుంచి రక్షణకు బీమా సౌకర్యాలు కల్పించే అంశాన్ని పరిశీలించాలి. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులైనవారికి ప్రాధాన్యం ఇవ్వాలి' అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

# మళ్లీ.. సెంటిమంట!

(మొదటి పేజీ తరువాయి)



ఆ పార్టీ సోషల్ మీడియా విభాగాలు మాత్రం అత్యంత దూకుడుగా వ్యవహరిస్తున్నాయి. పవన్ కల్యాణ్ గతంలో తెలంగాణపై చేసిన వ్యాఖ్యలను, చంద్రబాబు పాత రాజకీయాలను తవ్వి తీస్తూ రీల్స్, పోస్టులతో హోరెత్తిస్తున్నారు. నేరుగా విమర్శిస్తే నెగెటివ్ ఇంపాక్ట్ ఉంటుందని భావించి, సోషల్ మీడియా ద్వారా సెంటిమెంట్ మంటను రాజేసే బాధ్యతను కింది స్థాయి కేడర్‌కు అప్పగించినట్లు కనిపిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏపీ నేతలకు లొంగిపోతోందనే ముద్ర వేయడం ద్వారా రేవంత్ రెడ్డి సర్కార్‌ను ఇరకాటంలో పెట్టడమే వీరి ప్రధాన ఉద్దేశం.

### ఎన్టీఆర్ విగ్రహం నుంచి నాగేశ్వర్ దాకా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేసి టీడీపీ సానుభూతిపరులకు దగ్గరయ్యే ప్రయత్నం చేయగా, దానికి విరుగుడుగా ఇప్పుడు నాగేశ్వర్ ఇష్యూను విపక్షాలు వాడుకుంటున్నాయి. "తెలంగాణ గడ్డపై ఏపీ నేతల పెత్తనం ఏంటి?" అనే పాత నినాదాన్ని మళ్లీ వాడుతూ, రేవంత్ రెడ్డిని ఏపీ ప్రయోజనాల పరిరక్షకుడి గా చూపించే ప్రయత్నం జరుగుతోంది. పవన్ కల్యాణ్‌పై విమర్శలు గుప్పించి ఆయన అభిమానులను రెచ్చగొట్టి, తద్వారా వచ్చే ఘర్షణ వాతావరణాన్ని రాజకీయంగా వాడుకోవాలనేది ఈ షాడో పాలిటిక్స్ అసలు ప్లాన్ అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### జనం ఏమంటున్నారు..

దశాబ్దం క్రితం ఉన్నంత తీవ్రస్థాయిలో ఇప్పుడు సెంటిమెంట్ పనిచేస్తుందా అనేది సందేహమే. తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా యువత ఇప్పుడు ఉద్యోగాలు, అభివృద్ధి, మౌలిక సదుపాయాల గురించి ఆలోచిస్తున్నారు. కేవలం వ్యక్తుల మధ్య జరిగే మాటల యుద్ధాన్ని ప్రాంతీయ పోరాటంగా మార్చాలని చూస్తున్న వారి ఉద్దేశాన్ని సామాన్యులు గమనిస్తున్నారు. గత పదేళ్లలో ఏపీ-తెలంగాణ మధ్య సత్సంబంధాలు పెరగడం, వ్యాపార లావాదేవీలు విడదీయలేని విధంగా ఉండటంతో.. ఈ కృత్రిమ సెంటిమెంట్ పెద్దగా ప్రభావం చూపకపోవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏపీ రాజకీయాలపై నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలకు సమాధానం అక్కడి నుంచే రావాలి కానీ, దానిని తెలంగాణ సమస్యగా మార్చడం అంటే అభివృద్ధి అజెండా నుంచి ప్రజల దృష్టిని మళ్లించడమే అవుతుందన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఈ పాలిటిక్స్ మరింత ముదిరే అవకాశం ఉంది. అయితే, ప్రజలు వాస్తవాలను గ్రహిస్తున్న తరుణంలో.. కేవలం సెంటిమెంట్‌ను నమ్ముకుని చేసే రాజకీయాలు ఎంతవరకు ఫలిస్తాయో కాలమే నిర్ణయించాలి.

# కాంగ్రెస్ పాలన డిజాస్టర్

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర వ్యతిరేకి. రైతు డిస్కం పేరిట కుట్రలు చేస్తున్నారు. మోటార్లకు కాకుండా.. ట్రాన్స్‌ఫార్మర్లకు మీటర్లు పెడతా అంటున్నారు. మున్ముందు కచ్చితంగా మోటార్లకూ మీటర్లు పెడతారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకే 72 శాతం కాంట్రాక్టులు ఇవ్వాలని.. ఆంధ్రా కాంట్రాక్టర్లకు ఇవ్వకూడదని.. చట్టం తీసుకురండి. మేం మద్దతిస్తాం. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు గురించి మహారాష్ట్ర ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని సీఎం చెప్పడం హాస్యాస్పదమే. నిజంగా ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే.. మహారాష్ట్ర సీఎం ఇంటి ముందు ఆమరణ నిరాహారదీక్ష చేయాలి. 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కడితేనే ఎన్నికలకు పోతామని గతంలో మంత్రి పొంగులేటి చేసిన ప్రకటనకు కట్టుబడి ఉండాలి. తెలంగాణలో మోదీ.. రేవంత్‌రెడ్డిల జోడీ ప్రభుత్వం నడుస్తోంది. మరో 15-20 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా.. అడ్రస్ గల్లంతు చేసేది రేవంత్‌రెడ్డే. వచ్చే ఎన్నికల్లో కొడంగల్‌లో ఆయన్ను ఓడిస్తాం. 90కిపైగా సీట్లతో మళ్లీ అధికారంలోకి వచ్చేది గులాబీ జెండానే.

### జాతీయవాదం ముసుగులో ఆర్థిక ప్రాంతీయవాదం కరెక్టా?

జనసేన అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపైనా కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. "పవన్ కల్యాణ్.. ఒక్కటి గుర్తుపెట్టుకోవాలి. ముమ్మాటికీ తెలంగాణ.. ఇక్కడున్న నాలుగు కోట్ల మంది జాగీరే. మీరూ



రండి.. మీ కుటుంబాలు, వ్యాపారాలు ఇక్కడే ఉన్నాయి. ఉండండి.. ఎవరొద్దన్నారు? ప్రాంతాలుగా విడిపోయినా.. ప్రజలుగా కలిసి ఉండాలని కోరుకున్నాం. ప్రాంతీయవాదం.. ఉగ్రవాదం అంటూ మాట్లాడారు. మద్రాస్ నుంచి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుచేయాలని ఆనాడు పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష చేశారు. అది కూడా ప్రాంతీయవాదం అంటారా? ప్రధానమంత్రి మోదీ.. గుజరాత్ మీద ప్రేమతో తెలంగాణకు వచ్చిన పరిశ్రమలను వారి రాష్ట్రానికి తరలించుకుపోయారు. మరి జాతీయవాదం ముసుగులో చేస్తున్న ఈ ఆర్థిక ప్రాంతీయవాదం కరెక్టా? దేశభక్తి గురించి పవన్ కల్యాణ్ దగ్గర పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం మాకు లేదు. నిజాంకు వ్యతిరేకంగా కదం తొక్కిన నేల ఇది. మాకు పోరాటాలు, త్యాగాలు కొత్తకాదు. పవన్ కల్యాణ్‌ను ఏపీ ఉపముఖ్యమంత్రిగా గౌరవిస్తాం. కళాకారుడిగా అభిమానిస్తాం. సోదరుడిగా ఇంటికొస్తే బిర్యానీ పెడతాం. అంతేగానీ మా సచివాలయంలో కూర్చొని పెత్తనం చేస్తామంటే ఒప్పుకోం. ఎవరు.. ఎక్కడి నుంచైనా పోటీ చేయొచ్చు. కానీ, ఏ ప్రాంతంలోనైతే పోటీ చేయాలనుకుంటున్నారో.. ఆ ప్రాంత ప్రజల ఆకాంక్షలు, వారి మనోభావాలు, పోరాటాలు, త్యాగాలు కూడా మీరు తెలుసుకోవాలి. అయినా జనసేన కొత్తగా తెలంగాణలో పోటీ చేసేదేముంది? 2018లో చంద్రబాబు పోటీ చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో, మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో మీరు పోటీ చేశారు కదా? 11రోజులు అన్నం ముట్టకుండా ఉన్న వ్యక్తి.. మళ్లీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు మీటింగ్ పెట్టాల్సిన అవసరం ఉందా? తెలంగాణ ఏర్పాటు ఇష్టం లేదని డైరెక్టుగా చెప్పకుండా.. విభజించిన పద్ధతి నచ్చలేదని డొంక తిరుగుడు మాటలెందుకు? ఈ రాష్ట్రం వేలమంది బలిదానాలతో ఏర్పడింది. త్యాగాల నెత్తురుతో తడిచిన నేల ఇది. ఎప్పుడు ఏకతాటిపైకి వచ్చి ఎలా కొట్లాడాలో తెలంగాణ సమాజానికి బాగా తెలుసు. సెక్షన్ 8ని అడ్డం పెట్టుకొని.. హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేయాలన్న కుట్ర గతంలో కొంతజరిగింది. మరోసారి అలాంటి ప్రయోగాలు చేస్తారని నేను అనుకోవడం లేదు. ఒకవేళ అలాంటి ప్రయోగం చేస్తే.. తెలంగాణలో మరో బలమైన ఉద్యమం వస్తుంది. ఆ ఉద్యమానికి భారాస నాయకత్వం వహిస్తుంది" అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం

## హోటల్‌లో చెలరేగిన మంటలు.. 21 మంది దుర్మరణం

- మృతుల్లో 11 మంది విదేశీయులు
- మరో 35 మందికి తీవ్ర గాయాలు..
- 19 మంది పరిస్థితి ఆందోళనకరం
- విదేశాల నుంచి వైద్యం కోసం వచ్చిన వారే

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మాలవీయ నగర్ హౌజ్‌రానీ ప్రాంతంలో ఫ్లరిష్ స్టే బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ హోటల్‌లో భారీగా మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో 21 మంది మృతి చెందారు. మృతుల్లో 10 మంది భారతీయులు కాగా... మిగిలిన వారిలో తొమ్మిది మంది ఆఫ్రికా, ఇద్దరు తుర్క్‌మెనిస్థాన్‌కు చెందిన వారు. ఈ ప్రమాదంలో మరో 35 మంది గాయపడ్డారు. వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిలో 19 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఉదయం 8.50 గంటల సమయంలో చెఫ్ ఎలక్ట్రిక్ స్టవ్ వెలిగించిన సందర్భంగా మంటలు చెలరేగి ఒక్కసారిగా హోటల్ అంతా వ్యాపించాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అత్యవసర సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం నుంచి 58 మందిని కాపాడినట్లు అధికారులు తెలిపారు.

### తప్పించుకునే దారిలేక..

హోటల్‌లో బస చేసిన విదేశీయులంతా సెంట్రల్ ఆసియా, ఆఫ్రికా నుంచి స్థానికంగా వైద్య చికిత్స కోసం



వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. హోటల్ భవనం నుంచి బయటకు వెళ్లేందుకు ఒకటే మార్గం ఉండటంతో తప్పించుకునే దారిలేక ఎక్కువ ప్రాణనష్టం సంభవించింది. బాధితుల్లో కొందరు హోటల్ భవనంపై నుంచి కిందకు దూకి ప్రాణాలు కాపాడుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఓ మహిళ తన చిన్నారితో పాటు హోటల్ మూడో అంతస్తు నుంచి కిందికి దూకింది. అప్పటికే స్థానికులు నేలపై పరుపులు పరచడంతో దానిపై పడిన ఆమె స్వల్పగాయాలతో ప్రాణాలు దక్కించుకుంది.దిల్లీ ప్రభుత్వ ఆధ్వర్యంలోని బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ పథకం కింద ఈ హోటల్ నడుస్తోంది. అయితే, హోటల్‌లో పరిమితికి మించి నాలుగు రెట్లు ఎక్కువగా అతిథులకు వసతి సౌకర్యాలు కల్పించినట్లు ఆరోపణలున్నాయి. ఇందులోని అదనపు అంతస్తులను అనుమతుల్లేకుండా నిర్మించినట్లు అధికారులు వెల్లడించారు. కేవలం ఆరు గదులను మాత్రమే నిర్వహించడానికి లైసెన్స్ ఉందని, అయితే అగ్నిప్రమాదం జరిగిన సమయంలో అది ఏకంగా 25 గదులతో పనిచేస్తోందని ఓ వార్తా సంస్థ పేర్కొంది. హోటల్‌కు లవకేశ్ బజాజ్ అనే వ్యక్తిని భవన యజమానిగా గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేశామని, బజాజ్ ఆయన భార్య పరారీలో ఉన్నారని, వారిపై లుకౌట్ నోటీసు జారీచేశామని పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు సాగుతున్నట్లు చెప్పారు.అగ్నిప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు అన్నిరకాల సహాయం చేస్తామని వెల్లడించారు. మృతుల కుటుంబాలకు రూ.రెండు లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించారు.

### తండ్రి ఐసీయూలో.. కుమారుడి కుటుంబం అగ్నికీలల్లో..

దిల్లీ అగ్ని ప్రమాదంలో ఓ ఘటన అందరి హృదయాలను కలచివేసింది. ఈ దుర్ఘటనలో మరణించిన 10 మంది భారతీయుల్లో 8 మంది ఒకే కుటుంబానికి చెందినవారు. స్థానిక సాకేత్‌లో మాక్స్ ఆసుపత్రి ఐసీయూలో కొన్ని రోజులుగా రాధే శ్యాం అగర్వాల్(70) అనే వృద్ధుడు చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో చివరి క్షణాల్లో ఆయనకు దగ్గరలో ఉండాలని భావించి ఆయన కుమారుడు వివేక్ అగర్వాల్(40) తన తల్లి ప్రేమలత, భార్య తర్జానీ, ఇద్దరు కుమార్తెలు, మేనమామ అశోక్ గోయల్, పిన్ని కమల ఆమె భర్త జిమ్రి ఫ్లరిష్ స్టే బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ హోటల్‌లో ఉంటున్నారు. తాతను చూడటానికి మనవరాళ్లు బెంగళూరు నుంచి మరీ వచ్చారు. వారంతా బుధవారం హోటల్‌లో చెలరేగిన మంటల్లో ప్రాణాలు కోల్పోయారు.

# రెండు ముక్కలైన దీదీ పార్టీ

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో 28 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రతిపక్ష తృణమూల్ కాంగ్రెస్ పార్టీ(టీఎంసీ) రెండు ముక్కలైంది. 58 మంది అసమ్మతి ఎమ్మెల్యేలు మమతా బెనర్జీ పార్టీని చీల్చేశారు. అసెంబ్లీలో అసలైన టీఎంసీ శాసనసభాపక్షంగా అధికారికంగా గుర్తింపు పొందారు. బహిష్కృత ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ శాసనసభాపక్ష నేతగా ఎన్నికయ్యారు. తమను టీఎంసీ శాసనసభాపక్షంగా గుర్తిస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నట్లు తిరుగుబాటు వర్గం వెల్లడించింది. మరోవైపు ఇప్పటికీ మమతా బెనర్జీయే తమ నాయకురాలు అని రితబ్రత బెనర్జీ స్పష్టంచేశారు. తమ శాసనసభ బృందానికి ప్రధాన సలహాదారుగా వ్యవహరించాలని, తమకు మార్గనిర్దేశం చేయాలని ఆమెను కోరారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ ఘోర పరాజయం తర్వాత దీదీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ పెత్తనాన్ని ప్రశ్నిస్తూ ప్రారంభమైన తిరుగుబాటు చివరకు పార్టీని చీల్చడం గమనార్హం. పార్టీ చరిత్రలో ఇలాంటి సంక్షోభం తలెత్తడం ఇదే మొదటిసారి. అంతర్గత పోరు పట్ల వెంటనే అప్రమత్తమైన మమతా బెనర్జీ వర్గం తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన అన్ని సంస్థాగత కమిటీలను, అనుబంధ సంఘాలను తక్షణమే రద్దు చేసింది. ఈ పరిణామాలు టీఎంసీ దుస్థితికి అద్దం పడుతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. దీదీ పార్టీ భవిష్యత్తుపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

### మూడింట రెండొంతుల ఎమ్మెల్యేల బలం

తృణమూల్ బహిష్కృత ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ బుధవారం తన వర్గం ఎమ్మెల్యేలతో కలిసి స్పీకర్ రతీంద్ర బోసుతో సమావేశమయ్యారు. తమ వర్గాన్ని అసలైన టీఎంసీ శాసనసభాపక్షంగా గుర్తించాలని కోరారు. మొత్తం 58 ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన లేఖలను స్పీకర్‌కు సమరి?పంచారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం.. అనర్హత వేటు పడకుండా ఉండాలంటే తిరుగుబాటు వర్గానికి కనీసం మూడింట రెండొంతుల మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ఈ లెక్కన 54 మంది ఎమ్మెల్యేల మద్దతు లభిస్తే రితబ్రత వర్గంపై అనర్హత వేటు పడదు. అసెంబ్లీలో టీఎంసీకి మొత్తం 80 మంది ఎమ్మెల్యేలు ఉండగా, రితబ్రతకు 58 మంది మద్దతు ప్రకటించడంతో ఆయన వర్గాన్ని శాసనసభాపక్షంగా స్పీకర్ గుర్తించారు. తగిన సంఖ్యా బలం ఉండడంతో అనర్హత వేటు తప్పినట్లే. తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యేలు సమర్ ముఖోపాధ్యాయ, అరూప్ రాయ్, రతిన్ ఘోస్, జావెద్ ఖాన్, ప్రసూన్ బెనర్జీ సైతం అసమ్మతి వర్గంలో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత సొంత పార్టీ ఎమ్మెల్యేలపై మమతా బెనర్జీ పట్టు కోల్పోయినట్లు స్పష్టమవుతోంది. ప్రస్తుతం రాష్ట్రం బయట ఉన్న మరో ఇద్దరు శాసనసభ్యులు సైతం తమకే మద్దతు ఇస్తున్నారని, వారు త్వరలోనే తమ శిబిరంలో చేరుతారని రితబ్రత బెనర్జీ చెప్పారు. తామంతా తృణమూల్ కాంగ్రెస్ గుర్తుపైనే ఎన్నికల్లో గెలిచామని, అసెంబ్లీలో అసలైన టీఎంసీ శాసనసభాపక్షంగా ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని అన్నారు. స్పీకర్‌తో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తమకు మూడింట రెండొంతుల మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని స్పష్టంచేశారు. అఖ్రుజమన్‌ను చీఫ్ విప్‌గా, జావెద్ అహ్మద్ ఖాన్, సాందీపన్ సాహా, సబీనా యాస్మిన్, షియులీ సాహాను శాసనసభాపక్ష ఉపనేతలుగా నియమించినట్లు చెప్పారు. తమ శాసనసభాపక్షం కొత్త కూర్పును స్పీకర్ ఆమోదించారని, ప్రతిపక్ష నాయకుడి కోసం ఉద్దేశించిన కార్యాలయాన్ని తనకు కేటాయించారని తెలిపారు.

# కర్ణాటక పీఠంపై డీకే

బెంగళూరు, జూన్ 3: కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, ట్రబుల్ షూటర్ డీకే శివకుమార్ బుధవారం కర్ణాటక ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన మంత్రివర్గంలో సీనియర్ నేత జీ పరమేశ్వరతో సహా మరో 13 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేశారు. లోక్ భవన్‌లోని గ్లాస్‌హౌస్‌లో సీఎం డీకేఎస్‌తో సహా మొత్తం 14 మందిని గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ ప్రమా ణ స్వీకారం చేయించారు. కానీ మంత్రులకు శాఖలను కేటాయించలేదు. అయితే పరమేశ్వర్‌కు డిప్యూటీ సీఎం ఇచ్చే అవకాశం ఉంది. డీకే శివకుమార్ రాజ్యాంగం పుస్తకాన్ని చేతిలో పట్టుకుని, 'గంగాధర అజ్జ' అనే గురువు పేరు మీద, ఉపముఖ్యమంత్రిగా నియమితులు కానున్న పరమేశ్వర, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు మీద ప్రమాణ స్వీకారం చేశారు. డీకేఎస్ క్యాబినెట్‌లో ఇద్దరు మినహా మిగతావారందరూ గత ప్రభుత్వంలో మంత్రులుగా చేసిన వారే ఉన్నారు. మంత్రివర్గంలో తాజా మాజీ సీఎం సిద్ధరామయ్య, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే కుమారులకు కూడా చోటు దక్కింది. అయితే ప్రమాణ స్వీకారానికి ముందు డీకేఎస్‌కు ఫోన్లో సోనియాగాంధీ శుభాకాంక్షలు తెలిపారు. కర్ణాటక 25వ ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం బుధవారం అట్టహాసంగా జరిగింది. దీంతో గత మూడు సంవత్సరాలుగా కాంగ్రెస్ రాష్ట్రప్రభుత్వంలో చేటుచేసుకున్న ట్విస్ట్‌లకు ఎట్టకే లకు తెరపడింది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, రణదీప్‌సింగ్‌సూర్జేవాలా, తెలంగాణ, కేరళ సీఎంలు రేవంత్‌రెడ్డి, వీడీ సతీశన్, డిప్యూటీ ససీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ సీఎంలు, పలువురు అగ్రశ్రేణి కాంగ్రెస్‌నాయకులు హాజరయ్యారు. తెలగాణ మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ హారయ్యారు. వివిధ మఠాల అధిపతులతో సహా, అన్ని ప్రధాన మతాల మత గురువులు కూడా విచ్చేశారు. ప్రత్యేక ఆహ్వానితుల లో శివకుమార్ స్వగ్రామమైన కనకపురంలోని దొడ్డాలహళ్లిలో ఉన్న ఒక ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు కూడా ఉన్నారు. కార్మికులు, పారిశుధ్య కార్మికులు, రైతు నాయకులు, మహిళా స్వయం సహాయక సంఘాలు, కన్నడ అనుకూల సంస్థలతో సహా సమాజంలోని వివిధ వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### మంత్రులు వీరే..

మొత్తం 13 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరిలో పరమేశ్వర, కేహెచ్ మునియప్ప, కేజే జార్జ్, ఎంబీ పాటిల్, రామలింగారెడ్డి, సతీష్ జార్కిహోళి, కృష్ణ బైరేగౌడ, ప్రియాంక్ ఖర్గే, యూటీఖాదర్, ఈశ్వర్ ఖండ్రే, యతీంద్ర సిద్ధరామయ్య, బైరతి సురేష్, శరణ్ ప్రకాష్‌పాటిల్ ఉన్నారు. ఖాదర్, యతీంద్ర మినహా, మిగిలిన వారందరూ గత సిద్ధరామయ్య ప్రభుత్వంలో మంత్రులుగా పనిచే శారు. ఖాదర్ గతంలో కర్ణాటక స్పీకర్‌గా వ్యవహరించారు. ఎమ్మెల్సీ యతీంద్ర, మాజీ సీఎం సిద్ధరామయ్య కుమారుడు. సీఎం డీకేఎస్ మంత్రివర్గంలో అందరూ ఊ హించినట్లే తాజా మాజీ సీఎం సిద్ధరామయ్య, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికా ర్జున ఖర్గే కుమారులైన యతీం ద్ర సిద్ధరామయ్య, ప్రియాంక్‌ఖర్గేకు అవకా శం దక్కింది. తన తండ్రి ప్రభ్వుత్వంలో యతీంద్ర శాసనమండలి సభ్యుడిగా పనిచేశారు. ప్రియాంక్‌ఖర్గే కుచిత్తాపూర్ నియోజకవర్గం నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. సిద్ధరామయ్య మంత్రి వర్గంలో 2023 మే 20న రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ మంత్రిగా పనిచేశారు.

# తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌ను కలిసిన యూ ఎచ్ ఆర్ ఎల్ ఎ ఎ, ప్రతినిధులు.

**బోడుప్పల్, జూన్ 3 ( ప్రజాతీర్పు )**



యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ లీగల్ అవేర్‌నెస్ అసోసియేషన్ (యూ ఎచ్ ఆర్ ఎల్ ఎ ఎ) ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహిళల హక్కులు, చట్టపరమైన అవగాహన, మహిళా సాధికారత, భద్రత మరియు సంక్షేమానికి సంబంధించిన పలు ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు. మహిళలకు చట్టపరమైన అవగాహన కల్పించడం అత్యంత అవసరమని ప్రతినిధులు పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, వేధింపులను అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వహించాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వ సంస్థలు మరియు స్వచ్ఛంద సంస్థలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో యూ ఎచ్ ఆర్ ఎల్ ఎ ఎ, చైర్మన్ డి. కమలాకర్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరాజ్ ఫాతిమా, మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు బత్తిని మీనా, మేడిపల్లి మహిళా అధ్యక్షురాలు ఎ. మాలతి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు జి. లలిత, లీగల్ సెల్ అడ్వైజర్ కె. నాగజ్యోతి, మేడ్చల్ జిల్లా ప్రెసిడెంట్ కే.కే. చారి, జనరల్ సెక్రటరీ వి. నవీన్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల్ కదం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గద్వాల విజయలక్ష్మి యూ ఎచ్ ఆర్ ఎల్ ఎ ఎ, సంస్థ చేపడుతున్న మానవ హక్కులు, మహిళా హక్కులు మరియు చట్టపరమైన అవగాహన కార్యక్రమాలను అభినందించారు. మహిళల సాధికారత కోసం సంస్థ మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశం సానుకూల వాతావరణంలో కొనసాగి, మహిళల అభ్యున్నతి మరియు సామాజిక న్యాయం కోసం భవిష్యత్తులో పరస్పర సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు.



## జీవిత బీమా ఏజెంట్ల సమైక్య 1964 వరంగల్ డివిజన్ ఉమెన్స్ వెల్ఫర్ అధ్యక్షురాలుగా.శ్రీమతి.టి సరస్వతి ఎన్నిక

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) జూన్ 03**

ఇల్లందు :భారతీయ జీవిత భీమా వరంగల్ జోనల్ కొత్తగూడెం బ్రాంచ్ అధ్యక్షులు అల్లాడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, వరంగల్ డివిజన్ ఉమెన్ వెల్ఫేర్అధ్యక్షురాలిగా టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామానికి చెందిన శ్రీమతి టి. సరస్వతిఎన్నికైందిఈ సందర్భంగాఆమెను బ్రాంచ్ సభ్యులకు పరిచయం చేసే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ డివిజన్ అధ్యక్షులు పులి సుధాకర్ మాట్లాడుతూ, జూన్ 17--18 తేదీలలో హైదరాబాద్‌లో జరగనున్న ఆల్ ఇండియా జనరల్ బాడీ మీటింగ్కు ప్రతి బ్రాంచ్ నుండి కనీసం 50 మంది ప్రతినిధులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు బ్రాంచ్ అధ్యక్షులు అల్లాడి నాగేశ్వరరావు మాట్లాడుతూ 50 మందికి తగ్గకుండా ఆలిండర్ జనరల్ బాడీకి ఏజెంట్ మిత్రులు తీసుకువస్తామని చెప్పి హామీ ఇవ్వడం జరిగింది అలాగే డివిజన్ కమిటీ లోకి ఉప్పలయ్య తీసుకోవడం జరిగిందిఅలాగే జూలై నెలలో బ్రాంచ్ జనరల్ బాడీ సమావేశాలను నిర్వహించాలని, ప్రైమరీ మెంబర్‌షిప్‌ను అధిక సంఖ్యలో నమోదు చేయాలని పిలుపునిచ్చారు. ఏజెంట్ల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక డిమాండ్లను ప్రస్తావిస్తూ.ఏజెంట్ల మెడికల్ క్లెయిమ్ పరిమితిని ?25 లక్షలకు పెంచాలి.గ్రూప్ ఇన్సూరెన్స్ కవరేజీని ?50 లక్షలకు పెంచాలి.ప్రస్తుతం 69 సంవత్సరాల వరకు మాత్రమే అమలులో ఉన్న ఏజెంట్ల గ్రూప్ ఇన్సూరెన్స్‌ను, ఎల్ఐసీలో వారు పనిచేసే మొత్తం కాలానికి వర్తించేలా చేయాలి.అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ డివిజన్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ బెల్లంకొండ శ్రీనివాస్ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి సంగం భాస్కర్ రావు ట్రెజరర్ కాసుల శంకర్ మార్కాపురి నరసింహారావుసాంబశివరావు నిత్యానందం డి చంద్రమౌళి యాకయ్య ఉప్పలయ్యకె. సుగుణాకర్ ఎస్. రాజేశ్వరరావు వీరభద్రం రాజు వెంకటేశ్వరరావు రాంబాబు ప్రసాద్ సిరాజుద్దీన్ రెంటపల్లి రాజు శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు శ్రీమతి టి. సరస్వతి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో సంఘం మరింత అభివృద్ధి చెందాలని కోరారు.

# " డేవిడ్ రెడ్డి " సినిమా టైటిల్ తొలగించాలి

### హైందవ రెడ్డిసేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రావుల కిరణ్ రెడ్డి

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూన్ 3**



" డేవిడ్ రెడ్డి" పేరుతో పెట్టిన సినిమా టైటిల్ ను తొలగించాలని హైందవ రెడ్డిసేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రావుల కిరణ్ రెడ్డి డిమాండ్ చేశారు. రెడ్డి సమాజాన్ని కించపరచే, మతపరమైన ప్రచారం చేసే విధంగా రూపొందుతున్న "డేవిడ్ రెడ్డి" అనే సినిమా టైటిల్‌ను తక్షణం తొలగించకపోతే హైందవ రెడ్డి సేన ఆధ్వర్యంలో ఈ సినిమాని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సినిమా టైటిల్ ద్వారా రెడ్డి సమాజం క్రైస్తవ మతంలోకి మారిందని, స్వాతంత్ర్య పూర్వకాలంలో రెడ్ల నుంచి మతం మారిన వారు స్వాతంత్ర్య సమరయోధులుగా చిత్రీకరించి, ఒక కల్పిత పాత్రను సృష్టించి క్రైస్తవ మత వ్యాప్తిని ప్రోత్సహించడానికి ఈ చిత్రాన్ని ఓ అస్త్రంగా ,ఒక పనిముట్టుగా ఉపయోగించాలని ఉద్దేశంతో ఉన్నట్టు స్పష్టమవుతుందన్నారు. ఇలాంటి ప్రయత్నాల వల్ల రెడ్డి సమాజం గౌరవాన్ని, సాంస్కృతిక వారసత్వశీ గాయపడే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయం హైందవ రెడ్డిసేన రెడ్డి, సమాజం ఆత్మగౌరవాన్ని, హిందూ సంస్కృతిని ఎలాంటి బాహ్య శక్తుల నుంచైనా కాపాడటానికి కట్టుబడి ఉందన్నారు. సంబంధిత అధికారులు తక్షణం స్పందించి, సినిమా టైటిల్‌ను తోలగించి, రెడ్డి సమాజం భావనలను గౌరవించాలని హైందవ రెడ్డిసేన బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.



## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు

**(వి వెంకటేష్ ప్రజా తీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 3**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు అన్నారు. 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య, ఇతర ప్రభుత్వ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి ఎ.ఇ.ఇ. వీరేశ్ లతో కలిసి ప్లాస్టిక్ కాలుష్యంపై అవగాహన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సలహాదారు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి హానికారక ప్రభావం కలుగుతుందని, ప్లాస్టిక్ వినియోగం వల్ల భూమి, నీరు, జీవ వ్యవస్థలకు నష్టాలు జరిగే ప్రమాదం ఉందని తెలిపారు. నిత్యజీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి నియమాలు, ప్రత్యామ్నాయ మార్గాలు పాటించాలని, పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరాంపూర్‌లో నార్కోటిక్ డాగ్‌తో విస్తృత తనిఖీలు

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 3**

గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఎస్ఐ, సంతోష్ కోరారు.మంగళవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,ఐపీఎస్., ఆదేశాల మేరకు నార్కోటిక్ టీమ్, నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ మరియు పోలీసు సిబ్బంది కలిసి శ్రీరాంపూర్ బస్ స్టాండ్ ప్రాంగణం,బస్ స్టాండ్ పరిసర ప్రాంతాలు,ద్విచక్ర వాహనాల పార్కింగ్ స్థలం,ఆటో స్టాండ్, సమీపంలోని హోటళ్లు,పాన్ షాపులు తదితర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా ప్రయాణికుల సామాను,బస్ స్టాండ్ ఆవరణతో పాటు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సమాజంలో గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీ స్టాల్స్, పాన్ షాపులు, హోటళ్లు మరియు ఇతర దుకాణాల్లో నార్కోటిక్ డాగ్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టడమే ఈ ప్రత్యేక తనిఖీల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ప్రజలు గంజాయి, మాదకద్రవ్యాలకు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలపై ఏదైనా సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్ టీమ్ సభ్యులు,స్థానిక పోలీసులు,డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ లో యువ వైద్యురాలు ఆత్మహత్య అల్మాస్పూర్ లో విషాదం

**ఎల్లారెడ్డిపేట, జూన్ 3 (ప్రజా తీర్పు)**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామానికి చెందిన యువ వైద్యురాలు వరంగల్ లోని తన గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం చోటుచేసుకుంది. అల్మాస్పూర్ గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి పద్మ దంపతుల కుమార్తె సాయి కృప (24) వరంగల్ లోని ఓ కాలేజీలో పియోతెరఫీ కోర్సు పూర్తిచేసుకుని అక్కడే ఓ ప్రయోగ్రఫీలో వైద్యురాలిగా పనిచేస్తుంది. సోమవారం విధులు ముగించుకొని తన గదిలో ఏం జరిగిందో తెలియదు కానీ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. మంగళవారం ఉదయం గమనించిన స్థానికులు వెంటనే అల్మాస్పూర్ లోని తన తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరిన తల్లిదండ్రులు బంధువులు మృదేహాన్ని చూసి బోరున విలపించి తీవ్ర దుఃఖంలో మునిగారు. ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే ప్రజా తీర్పు భైంసా) జూన్ 3**



నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని హంపోలి కే మరియు బోరెగాం గ్రామలలో ఇటీవలే అనారోగ్యంతో స్వర్గస్తులైన వారి బాధిత కుటుంబాలను ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావుపటేల్,పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబ సభ్యులను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వారి కుటుంబాలకు ధైర్యం చెప్పి, ఈ కష్టకాలంలో తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# గుడి తలుపులు తట్టేముందు... ఒక్కసారి గుండె తలుపు తట్టి చూడు!

జీవితం ఒక పరుగుల తీరమైపోయింది. ప్రతి ఉదయం సూర్యుడు ఉదయించక ముందే, నగరాలు నిద్ర లేవక ముందే లక్షలాది మంది మనుషులు ఆలయాల వైపు పరుగు తీస్తుంటారు. వారి చేతుల్లో రంగురంగుల పూలదండలు, నోట్లో అస్పష్టంగా పలికే మంత్రాల జపాలు, హృదయంలో కోర్కెల వేడుకోళ్ళు! అవును, మానవాళి ఎప్పుడూ దేవుడి కోసమే వెతుకుతోంది. ఎక్కడో ఏ రాతి విగ్రహంలోనో, మెరిసే లోహపు ప్రతిమలోనో, పురాతన వేదగ్రంథాల పుటల పాళీలలోనో ఆ పరమాత్ముడు దాక్కున్నాడని మన నమ్మకం. కానీ, నిత్యం గందరగోళంలో మునిగితేలే ఈ ఆధునిక ప్రపంచంలో ఒక్క క్షణం ఆగి ఆలోచిద్దాం. అదే ఆరాటం, అదే తీవ్రత, అదే నిబద్ధతతో మనిషి తనను తాను ఎప్పుడైనా వెతుక్కున్నాడా? తను ఎవరనే ప్రశ్న ఎప్పుడైనా వేసుకున్నాడా? ఈ చిరు ప్రశ్నే నేటి ఆధ్యాత్మిక జీవన శైలికి అసలైన మూలస్తంభం. ప్రాచీన కాలం నుండి భారతీయ తత్త్వచింతన, ఋషుల వాణి ఒక అద్భుతమైన, రోమాంచితమైన సత్యాన్ని బోధిస్తూ వచ్చింది. ఉపనిషత్తుల సారం "అహం బ్రహ్మాస్మి" (నేనే బ్రహ్మమను) అని గంభీరంగా ప్రకటిస్తే, "తత్ త్వమసి" (అదే నువ్వు) అంటూ వేదాంతం దారి చూపింది. బుద్ధుని ప్రశాంత బోధనలు, కబీర్ దాసు ఆత్మీయ కీర్తనలు అన్నీ ఒకే సత్యాన్ని చాటుతున్నాయి. దైవం అనేది మన అంతరాత్మలోనే నివసిస్తోంది. అది వీధుల్లో వెతికితే దొరికే వస్తువు కాదు, అంగట్లో కొనే సరుకు అంతకన్నా కాదు.కానీ, నేటి కార్పొరేట్ యుగంలో మనం ఒక విచిత్రమైన వైరుధ్యాన్ని, అగాధాన్ని చూస్తున్నాం. ఒకవైపు చూస్తే భారీ మతపరమైన ఆచారాలు, ఆర్భాటాల పండుగలు, విలాసవంతమైన తీర్థయాత్రలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కానీ మరోవైపు, అదే సమాజంలో మానసిక ఒత్తిడి, డిప్రెషన్, అంతులేని అసంతృప్తి కూడా అంతే వేగంగా విస్తరిస్తున్నాయి. ఇవి రెండూ ఒకే కాలంలో సమాంతరంగా పయనించడం మనల్ని ఒక పెద్ద ప్రశ్నార్థకం ముందు నిలబెడుతుంది. మనం దేవుడికి అత్యంత సమీపంగా ఉన్నామని భ్రమపడు తున్నప్పుడు, మరి మన మనసులకు శాంతి ఎందుకు దొరకడం లేదు? ఈ ప్రశ్న వెనుక ఉన్న మర్మం చాలా సరళమైనది. మనం బాహ్యంగా దేవుడిని వెతుకుతున్నాం కానీ, అంతరంగంలో ఆయనతో అనుసంధానం కావడం మర్చిపోతున్నాం. ఆధ్యాత్మిక గురువు శ్రీ రామకృష్ణ పరమహంస ఒక చక్కని ఉదాహరణ చెప్పారు. దేవుడు మీలోనే ఉన్నాడు, కానీ మీరు వేరే చోట వెతుకుతున్నారు. ఇది ఎలా ఉందంటే ఒక వ్యక్తి తన ఇంటి తాళంచెవిని చేతిలోనే పట్టుకుని, ఇల్లంతా కంగారుగా వెతికినట్టు ఉంటుంది. మహర్షి రమణులు తన జీవితమంతా ఒకే ఒక దివ్య సూత్రాన్ని బోధించారు. అదే, నేను ఎవరిని? అనే ప్రశ్న. ఈ ఒక్క ప్రశ్న మనసును బాహ్య ప్రపంచం నుండి లాగి, లోపలికి ప్రయాణించేలా చేస్తుంది. ఆ నిశ్శబ్దంలోనే అసలైన సమాధానం దొరుకుతుంది. రమణుల ప్రకారం, ఆత్మ సాక్షాత్కారమే అత్యున్నత ఆధ్యాత్మిక స్థితి. అది కేవలం గుళ్ళ చుట్టూ తిరగడం వల్లనో, యాంత్రికంగా చేసే జపాల వల్లనో సాధ్యం కాదు, మన నిజ స్వరూపాన్ని మనం నగ్నంగా, స్పష్టంగా అర్థం చేసుకున్నప్పుడే సాధ్యమవుతుంది. గౌతమ బుద్ధుని జీవితమే దీనికి ఒక గొప్ప నిదర్శనం. ఆయన సత్యాన్వేషణ కోసం ఆరు సంవత్సరాల పాటు అడవుల్లో బాహ్యంగా కఠోర తపస్సు చేశారు. శరీరాన్ని శుష్కింపజేశారు. కానీ ఆ బాహ్య సాధనలేవీ ఆయనకు ముక్తిని ఇవ్వలేదు. చివరకు బోధగయలో ఒక నిశ్శబ్ద రాత్రి, బోధి వృక్షం నీడన తన అంతరాత్మలోకి తలదూర్చి, తనను తాను పూర్తిగా పరీక్షించుకున్నప్పుడే ఆయనకు జ్ఞానోదయం అయింది. ఆ మేల్కొలుపే నిర్వాణ (నిర్వాణం). అది విశ్వంలో ఎక్కడో లేదు, ఆయన లోపలే దాగి ఉంది. మన తెలుగు నేల, ఇక్కడి భక్తి కావ్యాలు కూడా



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

ఇదే పరమార్థాన్ని ఎంతో మధురంగా, జనరంజకంగా చెప్పాయి. పదకవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యుల కీర్తనలు చూస్తే,మనసు నిలపవయ్యా తంద్రీ, మాయలోన నిలపకయ్యా అంటూ వేడుకుంటారు. ఆయన తిరుపతి కొండపై ఉన్న శిలా విగ్రహాన్ని మాత్రమే కాదు, తన హృదయ పీఠంపై కూర్చున్న వెంకటేశ్వరుడిని దర్శించి పులకించిపోయారు.అలాగే, పోతన భాగవతంలో ప్రహ్లాదుని పాత్ర ద్వారా సమాజానికి ఒక శాశ్వత సత్యాన్ని అందించారు. హిరణ్యకశిపుడు నీ దేవుడు ఎక్కడ? అని గద్దించినప్పుడు, ప్రహ్లాదుడు ఎంతో స్థితప్రజ్ఞతతో అందు గలడు ఇందు లేడను సందేహము వలదు చక్రి సర్వోపగతుడు అంటాడు. అంటే దైవం కేవలం స్తంభంలోనో, కంబంలోనో లేదు. అది నీలో, నాలో, ప్రతి అణువులో అంతర్లీనంగా ఉంది. ఇది కేవలం పురాణ కథ కాదు, మానవ మనస్తత్వానికి అద్దం పట్టే ఆధ్యాత్మిక రహస్యం. చిత్రమేమిటంటే, నాడు ఋషులు చెప్పిన దాన్నే నేటి ఆధునిక విజ్ఞాన శాస్త్రం (సాఽఱవఅషవ) కూడా అంగీకరిస్తోంది. ధ్యానం (వీవసఱ్‌ఆశీఅ) మీద ప్రపంచవ్యాప్తంగా జరిగిన వందలాది న్యూరోలాజికల్ పరిశోధనలు ఒక విషయాన్ని స్పష్టంగా నిరూపించాయి. రోజుకు కేవలం 20 నిమిషాల పాటు ప్రశాంతంగా ధ్యానం చేయడం వల్ల మెదడులోని గ్రే మేటర్ పెరుగుతుంది. ఒత్తిడిని కలిగించే హార్మోన్లు తగ్గి, ఏకాగ్రత, జీవన ఉత్సాహం రెట్టింపవుతాయి. ఇది ఏ ఒక్క మతానికో పరిమితమైనది కాదు, మానవ మెదడు యొక్క సహజ సిద్ధమైన నైసర్గిక శక్తి.అయితే, అంతరంగ సాధన అంటే సంసారాన్ని వదిలేసి అడవులకు వెళ్ళడం కాదు. ప్రతి పనిని సంపూర్ణమైన అవగాహనతో, ప్రేమతో చేయడమే అసలైన ఆధ్యాత్మికత. ఒక తల్లి తన బిడ్డను లాలిస్తూ పెంచడంలో, ఒక రైతు చెమటోడ్చి పొలాన్ని సాగు చేయడంలో, ఒక శ్రామికుడు ఇటుకలు పేర్చడంలో, ఒక కళాకారుడు తన హృదయాన్ని పెయింటింగ్‌లో కుమ్మరించడంలో ఆయా పనుల్లో పూర్తిగా లీనమైపోయే ఆ పరిపూర్ణ స్థితి ఏదైతే ఉందో, అదే దైవత్వం. భగవద్గీతలో కృష్ణ పరమాత్మ చెప్పిన కర్మయోగం ఇదే!మన నిత్య జీవితంలో మనల్ని మనం వెతుక్కోవడానికి కొన్ని సులువైన మార్గాలు ఉన్నాయి. రోజు మొత్తంలో కనీసం పది నిమిషాలు మీ మొబైల్ ఫోన్‌ను పక్కన పెట్టండి. టీవీ కట్టేయండి. ఊరికే ప్రశాంతంగా కూర్చోండి. కేవలం మీ శ్వాసను మాత్రమే గమనించండి. ఆ నిశ్శబ్దంలో మీరు ఎప్పుడూ వినని ఒక మధురమైన స్వరాన్ని వింటారు అదే మీ అంతరాత్మ పిలుపు. రాత్రి పడుకునే ముందు మనల్ని మనం కొన్ని ప్రశ్నలు వేసుకోవాలి. ఈ రోజు నా మాటల వల్ల ఎవరైనా బాధపడ్డారా?,నా నిజమైన సంతోషం ఎందులో ఉంది?, నాలో ఉన్న భయాలు ఏమిటి, వాటిని నేను ఎందుకు వదలలేకపోతున్నాను?. ఇవే నిజమైన ఆధ్యాత్మిక ప్రశ్నలు. తనను తాను వెతుక్కోవడంలో అత్యంత కఠినమైనది, ముఖ్యమైనది తన లోపాలను తాను అంగీకరించి, పాత పొరాటాలను క్షమించుకోవడం. ఆత్మ పరిశోధన చేసేటప్పుడు మనలోని చెడు ఆలోచనలు (నీడలు) కూడా కనిపిస్తాయి. వాటిని చూసి పారిపోకుండా, ప్రేమతో అంగీకరించి, అధిగమించడమే అసలైన పరిపక్వత. దేవుడి కోసం ఎక్కడెక్కడో వెతుకుతూ, అలసిపోతున్న ఓ ఆధునిక మానవుడా ఒక్క క్షణం ఆగు. సుదీర్ఘంగా శ్వాస తీసుకో, నీ లోపలికి నీవు తొంగి చూడు. ఆకాశం ఎక్కడో పైన లేదు, నువ్వు ఆల్రెడీ ఆకాశంలో భాగమైన భూమిపైనే నిలబడి ఉన్నావు. దేవుడు ఎక్కడో మేఘాల వెనుక దాక్కోలేదు, ఆయన నీలోనే ఊపిరిగా కదులుతున్నాడు. ఆ సత్యాన్ని సాక్షాత్కరించుకోవడానికి పెద్ద పెద్ద పాండిత్యాలు అక్కర్లేదు. కేవలం కొంచెం నిజాయితీ, కాస్త సాహసం, తనను తాను ప్రేమించుకోగలిగే స్వచ్ఛమైన మనసు ఉంటే చాలు. సమాజంలో ఆలయాలు ఖచ్చితంగా అవసరమే. అవి మనల్ని ఒకచోట చేర్చుతాయి, సంస్కృతిని కాపాడతాయి, సమాజంలో ఒక క్రమశిక్షణను ఉంచుతాయి. కానీ ఆ ఆలయంలో ఉన్న విగ్రహంలో దేవుడిని చూడాలంటే, మొదట మనలో ఉన్న దైవాంశను మనం గుర్తించాలి. నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగోర్ అన్నట్లు. నువ్వు దేవుడికి దగ్గరగా ఉండాలని ఆరాటపడితే ముందు నీ మనసుకు నువ్వు దగ్గరగా అవ్వడం నేర్చుకో. ఈ పేజీని ఇక్కడితో ముగించి, తదుపరి పనిలోకి వెళ్ళేముందు ఒక్క రెండు నిమిషాలు కళ్ళు మూసుకోండి. మీతో మీరు మాట్లాడుకోండి. ఈ జన్మలో మీరు చేయగలిగే అత్యున్నతమైన, పరమ పవిత్రమైన పూజ ఇదే! ఇది మీ జీవితంలోకి, మీ కుటుంబంలోకి ఊహించని ప్రశాంతతను మోసుకొస్తుంది.



# న్యాయవాదుల రక్షణ చట్టం హర్షనీయం

- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి లక్ష్మణ్ కుమార్‌లకు కృతజ్ఞతలు
- ఐఎల్ పిఏ జిల్లా జాయింట్ సెక్రెటరీ జాగాల రమేష్

**(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) జూన్ 03:**

న్యాయవాదుల భద్రత, గౌరవ పరిరక్షణ మరియు స్వేచ్ఛాయుతంగా వృత్తి నిర్వహణకు భరోసా కల్పించే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావడం హర్షణీయమని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఐఎల్‌పీఏ) జిల్లా జాయింట్ సెక్రటరీ జాజాల రమేష్ అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలో న్యాయవాదులతో కలిసి ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు న్యాయ వ్యవస్థలో కీలకమైన భాగమని, ప్రజలకు న్యాయం అందించడంలో వారి పాత్ర అత్యంత ముఖ్యమైనదని పేర్కొన్నారు. విధుల నిర్వహణలో న్యాయవాదులపై జరిగే దాడులు, బెదిరింపులు, వేధింపులను అరికట్టేందుకు ఈ చట్టం ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ చట్టం ద్వారా న్యాయవాదులు మరింత భద్రతతో, ఆత్మవిశ్వాసంతో తమ విధులు నిర్వహించే అవకాశం కలుగుతుందని తెలిపారు. దేశంలోనే ఆదర్శవంతమైన న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకువచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ చట్టం అమలుకు సహకరించిన తెలంగాణ మంత్రివర్గ సభ్యులకు, శాసనసభ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. స్థానిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు న్యాయవాదుల సంక్షేమం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొంటూ, ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ చట్టం సాధన కోసం నిరంతరం కృషి చేసిన బార్ అసోసియేషన్లు, న్యాయవాద సంఘాల నాయకులు మరియు న్యాయవాదులందరికీ అభినందనలు తెలిపారు. న్యాయవాదుల గౌరవాన్ని, భద్రతను పరిరక్షించే ఈ చట్టం సమర్థవంతంగా అమలై తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కలమడుగు హరిప్రసాద్, సిద్ధిని బాల్ లింగు పాల్గొన్నారు



# తెలంగాణ జోలికి వస్తే ఖబర్దార్ పవన్ కల్యాణ్..

- కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి తాడూరు శ్రీనివాస్ గౌడ్.

**సిద్దిపేట జూన్03(ప్రజా తీర్పు ప్రతినిధి ):**

తెలంగాణపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయొద్దని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, సిద్దిపేట అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి తాడూరి శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డాడు. బుధవారం సిద్దిపేటలో డీసీసీ కార్యదర్శి వంగరి నాగరాజుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం వేలాది మంది ఉద్యమకారులు పోరాడి, అమరుల త్యాగాల ఫలితంగానే రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. "తెలంగాణ బరాబర్ తెలంగాణ ప్రజల జాగీరు. మా తాతలు, తండ్రులు ఇక్కడే పుట్టి పెరిగారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను సహించం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పార్లమెంటులో మద్దతుగా ఓటు వేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌పై పవన్ కల్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2న 'తెలంగాణ నవ నిర్మాణ సభ' పేరుతో హైదరాబాద్‌లో సభ నిర్వహించడం వెనుక ఉద్దేశం ఏమిటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమం, అమరవీరుల త్యాగాల పట్ల గౌరవం లేని వ్యక్తిగా పవన్ కల్యాణ్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కొండగట్టు అంజన్న ఆలయానికి టీటీడీ నిధులతో చేసిన సహాయాన్ని తన వ్యక్తిగత విరాళంలా ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. తెలంగాణ ప్రజలు కూడా తిరుమల తిరుపతి దేవస్థానానికి విరాళాలు అందిస్తారని, టీటీడీ నిధులు ప్రజలవేనని గుర్తు చేశారు. మా అభివృద్ధి మేమే చూసుకుంటాం. అనవసరంగా తెలంగాణ జోలికి రావద్దు" అని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. పవన్ కల్యాణ్ వెనుక కొందరు రాజకీయ శక్తులు పనిచేస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేసిన ఆయన, సినిమా డైలాగులతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. తెలంగాణ కోసం పోరాడిన నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు తగిన గుణ పాఠం చెప్పు తారు అని అన్నారు. చివరగా గాంధీ కుటుంబంపై వ్యాఖ్యలు చేసే నైతిక హక్కు పవన్ కల్యాణ్‌కు లేదని, దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన కుటుంబం గాంధీ కుటుంబమని పేర్కొంటూ శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా స్పందించారు.

# డి ఈ ఓ రాం కు సన్మానం...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 3.**



జగిత్యాల జిల్లా నుండి 126 మంది విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించిన సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము ను సన్మానించిన పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు 2026 ఎస్ ఎస్ సి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించి జగిత్యాల జిల్లాకు చెందిన 126 మంది విద్యార్థులు బాసర త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించి తెలంగాణ రాష్ట్రంలోనే జగిత్యాల్ జిల్లాను రెండో స్థానంలో నిలిచినందుకు జిల్లా విద్యాధికారి కే రామును సన్మానించిన పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాళ్ళ అమర్నాథ్ రెడ్డి

# తెలంగాణ రైతులపై కేంద్రం చిన్న చూపు

- రాష్ట్రంలో ఒక వైపు ధాన్యం ఉత్పత్తి పెరుగుతుంటే కేంద్రం ధాన్యం సేకరణ లక్ష్యాన్ని కుదిస్తుంది
- తెలంగాణ లో కేంద్రం ధాన్యం సేకరణ లక్ష్యాన్ని పెంచాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూన్ 3**



తెలంగాణ రైతులు దేశంలోనే అత్యధికంగా ధాన్యం ఉత్పత్తి చేస్తుంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం రాష్ట్ర రైతుల పట్ల వివక్ష చూపుతూ ధాన్యం సేకరణ లక్ష్యాలను కుదించడం దురదృష్టకరమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలనే సంకల్పంతో ప్రజా పాలన ప్రభుత్వం పనిచేస్తుంటే, కేంద్రం మాత్రం రైతులను నిరాశపరుస్తోందనీ తెలిపారు. 2025-26 రబీ (యాసంగి) సీజన్‌లో ఇప్పటివరకు 67.03 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, రూ.12,375 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని, 10 లక్షల మందికి పైగా రైతులు లబ్ధి పొందారన్నారు. అకాల వర్షాల వల్ల తడిసిన 10,215 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కూడా రైతులు నష్టపోకుండా ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించిందనీ గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 8575 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు కేంద్రాలకు తీసుకొచ్చే చివరి గింజ వరకు కొనుగోలు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందనీ కానీ కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లేదని పేర్కొన్నారు. యాసంగిలో తెలంగాణలో 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే , కేంద్రం కేవలం 52 లక్షల టన్నులు, అంటే 37 శాతానికి పరిమితం చేసిందని తెలిపారు. మరోవైపు పంజాబ్‌కు 86 శాతం, ఛత్తీస్‌గఢ్‌కు 67 శాతం, హర్యానాకు 65 శాతం, ఒడిశాకు 52 శాతం సేకరణ లక్ష్యాలు కేటాయించిన కేంద్రం, తెలంగాణకు మాత్రం కేవలం 37 శాతం మాత్రమే కేటాయించడం రాష్ట్రం పట్ల బీజేపీ చేస్తున్న వివక్షను ఎండగట్టారు. గత ప్రభుత్వం పదేళ్లలో ధాన్యం కొనుగోళ్లకు రూ.1.35 లక్షల కోట్లు ఖర్చు చేయగా, ప్రజా ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే రూ.84 వేల కోట్లను రైతుల కోసం ఖర్చు చేసి సగటున ఏడాదికి రూ.42 వేల కోట్లను రైతుల కోసం వెచ్చించడం కాంగ్రెస్ ప్రభుత్వ రైతు సంక్షేమ నిబద్ధతకు నిదర్శనం అన్నారు. కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకుంటోందని కొనుగోళ్ల బాధ్యత మొత్తం రాష్ట్రాలపై భారం మోపుతోందన్నారు. మొక్కజొన్నకు క్వింటాల్‌కు రూ.2,400 చెల్లిస్తూ ఇప్పటికే రూ.1172 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని , జొన్నలను క్వింటాల్‌కు రూ.3699 చొప్పున కొనుగోలు చేసి రూ.350 కోట్లను రైతులకు చెల్లిస్తే ఇందులో కేంద్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం దురదృష్టకరం అన్నారు. తెలంగాణ రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం ధాన్యం సీలింగ్‌ను వెంటనే ఎత్తివేయాలని రాష్ట్రంలో పండిన ధాన్యంలో కనీసం 70 శాతం కొనుగోలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.

### తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై కేంద్రం, రాష్ట్ర బీజేపీ నేతల నిర్లక్ష్యం

ఉత్తర తెలంగాణ రైతుల భవిష్యత్తుకు అత్యంత కీలకమైన తుమ్మిడిహెట్టి బ్యారేజీ అంశంపై ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తోందని. మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చల కోసం రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు లేఖలు రాసినా స్పందన లేదన్నారు. ఇటీవల మే 6 వ తేదీన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,మే 25 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కు లేఖలు రాసినా ఇప్పటివరకు స్పందించలేదనీ తెలిపారు. తెలంగాణ ప్రయోజనాల కోసం రాష్ట్ర బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదనీ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా, తెలంగాణ బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎందుకు ఒత్తిడి తేవడం లేదన్నారు. తెలంగాణ రైతులకు రావాల్సిన నీటి హక్కుల విషయంలో బీజేపీ మౌనం వీడాలని సూచించారు. ఉత్తర తెలంగాణ రైతుల ప్రయోజనాల కోసం 152 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర బీజేపీ నాయకులను డిమాండ్ చేశారు.



# నిరుపేదలకు ఆరోగ్య భద్రత కలిపించడమే ప్రభుత్వ లక్ష్యం

- కోహెడ సర్పంచ్ బందెల సుజాత బాలకిషన్
- కోహెడలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**కోహెడ, జూన్ 03 ( ప్రజాతీర్పు)**

నిరుపేద కుటుంబాలకు ఆరోగ్య భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అందులో భాగంగానే ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్‌ఎఫ్) పేదలకు ఒక సంజీవనిలా మారిందని కోహెడ గ్రామ సర్పంచ్ బందెల సుజాత బాలకిషన్ పేర్కొన్నారు. బుధవారం కోహెడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వివిధ అనారోగ్య సమస్యల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బందెల సుజాత బాలకిషన్ , ఉప సర్పంచ్ కందాల వెంకటేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముంజ తిరుపతి మాట్లాడుతూ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో భారీ ఖర్చులతో వైద్యం చేయించుకుని ఆర్థికంగా కుదేలైన నిరుపేదలను ఆదుకోవడానికి ప్రభుత్వం ఈ నిధులను అందిస్తోందని పేర్కొన్నారు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా గ్రామ అభివృద్ధికి, ప్రజా సేవకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన లబ్ధిదారులు గుళ్ళ శ్రీరామ్ యాద రాములు రేవోజు రాజమణి ఒగ్గు లక్ష్మి, ముంజ సులోచన సము .పోచయ్య అడ్ల బాలవ్వ జెట్టి అంజి తలారి పోచవ్వలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చుక్క శంకర్ గుగిళ్ళ శ్రీను గజ్జెల ప్రవీణ్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొమ్మాట జగన్ రెడ్డి వేల్పుల వెంకటస్వామి సంతోష్ రెడ్డి గోవిందు రమేష్ పల్లె భూం రెడ్డి చుక్క అశోక్ పోతిరెడ్డి సదానందం మాజీ ఉప సర్పంచ్ యాద అశోక్ తదితరులు పాల్గొన్నారు. కష్టకాలంలో తమకు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నందుకు లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రికి స్థానిక సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు ప్రతినిధులు పాల్గొన్నారు.

# మేడిపల్లి లో పెట్రోల్ లారీ ప్రమాదం.. భారీ ట్రాఫిక్ జామ్.. డ్రైవర్‌కు స్థానిక రిపోర్టర్లే ప్రాణరక్షకులు..!

- 108 ఆలస్యమవడంతో అపెక్స్ ఆస్పత్రికి తరలింపు.

**మేడిపల్లి, జూన్ 3 (ప్రజాతీర్పు)**



మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి కమాన్ వద్ద హైదరాబాద్--వరంగల్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం తీవ్ర కలకలం రేపింది. ఓ పెట్రోల్ ట్యాంకర్ లారీ అదుపుతప్పి ఫ్లైఓవర్ పిల్లర్ నం.102ను ఢీకొట్టడంతో డ్రైవర్ గాయపడగా, జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ప్రమాదాన్ని గమనించిన స్థానిక రిపోర్టర్లు చంద్రశేఖర్, శ్రీనివాస్, ప్రవీణ్ వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అయితే ట్రాఫిక్ అంతరాయం కారణంగా అంబులెన్స్ ఆలస్యమవుతుందని గుర్తించిన వారు మానవతా దృక్పథంతో గాయపడిన డ్రైవర్‌ను స్థానిక అపెక్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు చేపట్టారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు, ట్రాఫిక్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదం కారణంగా హైదరాబాద్ నుంచి ఘట్‌కేసర్, యాదాద్రి, వరంగల్ వైపు వెళ్లే వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమించగా, రాకపోకలను సాధారణ స్థితికి తీసుకురావడానికి చర్యలు కొనసాగించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారణ చేపట్టారు.

## సీపీఆర్ చేసి నిండు ప్రాణాన్ని కాపాడిన కోర్టు కానిస్టేబుల్ భాస్కర్

**(నారుకట్ల మధు ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) జూన్ 3**



జిల్లా కోర్టు ఆవరణలో గుండె నొప్పితో కుప్పకూలిని వ్యక్తికి సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన కొనరావుపేట కోర్టు కానిస్టేబుల్ భాస్కర్. లికోర్టు కానిస్టేబుల్ భాస్కర్ ని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే. జిల్లా కోర్టు ఆవరణలో ఇల్లంతాకుంట మండలం కట్కూరు గ్రామానికి చెందిన వెంకటేశం కోర్టు కి హాజరు కాగా అకస్మాత్తుగా గుండె నొప్పితో కుప్పకులగా అక్కడే ఉన్న కొనరావుపేట పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ భాస్కర్ సకాలంలో స్పందించి సీపీఆర్ చేయడంతో బాధితుడు స్పృహలోకి రావడంతో పాటు ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. లికానిస్టేబుల్స్ చాకచక్యంగా వ్యవహరించడంతో వెంకటేశం ప్రాణాలతో బయటపడ్డారు. సీపీఆర్ చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ లను నెటిజన్లు అభినందిస్తున్నారు. హార్ట్ ఎటాక్ వచ్చిన వారికి తక్షణం సాయపడేలా పోలీసులకు ఉన్నతాధికారులు ఇప్పించిన సీపీఆర్ శిక్షణ ఓ నిండు ప్రాణం నిలబెట్టింది.

# పవిత్ర స్నానాల ప్రదేశాన్ని చెత్తకుప్పగా మార్చిన నిర్వాకం

- గ్రావిటీ కాలువలో వందలాది మృత కోళ్లు..
- దుర్గంధంతో అల్లాడుతున్న రైతులు, భక్తులు
- భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయంటూ ఆగ్రహం..
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**రామడుగు, జూన్ 03 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



రామడుగు మండల కేంద్రంలోని గాయత్రి పంప్ హౌస్ గ్రావిటీ కాలువ పరిసర ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తులు వందల సంఖ్యలో చనిపోయిన కోళ్లను సంచుల్లో తీసుకొచ్చి పడవేయడంతో తీవ్ర దుర్గంధం వ్యాపించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాలువలోనే కాకుండా కాలువ పక్కన ఉన్న ర్యాంపు వద్ద కూడా మృత కోళ్ల సంచులను పడవేయడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీరు ప్రవహిస్తున్న ఈ ప్రాంతాన్ని స్థానికులు పవిత్ర ప్రదేశంగా భావిస్తారు. కాలువ పక్కన ఉన్న ర్యాంపు వద్ద గ్రామస్తులు, భక్తులు, మత్స్యకారులు కలిసి శివలింగాన్ని ప్రతిష్ఠించారు. పండుగలు, పుణ్యదినాల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు అక్కడికి చేరుకుని పుణ్యస్నానాలు ఆచరిస్తుంటారు. అయితే అలాంటి పవిత్ర ప్రదేశంలోనే మృత కోళ్లను విచక్షణారహితంగా పడవేయడం పట్ల భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఉదయం స్నానాల కోసం అక్కడికి వెళ్లిన పలువురు భక్తులు ర్యాంపు వద్ద పేరుకుపోయిన మృత కోళ్లు, వ్యాపిస్తున్న భరించలేని దుర్గంధాన్ని చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. కొందరు భక్తులు అక్కడి పరిస్థితిని చూసి వెంటనే వెనుదిరగాల్సి వచ్చిందని స్థానికులు తెలిపారు. పవిత్ర స్నానాల కోసం వచ్చే ప్రదేశాన్ని చెత్తకుప్పగా మార్చడం భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇదే కాలువలోని నీటిని ఆధారంగా చేసుకుని రైతులు తమ వ్యవసాయ భూములకు నీరందించేందుకు బోరు మోటార్లు ఏర్పాటు చేసుకున్నారు. మృత కోళ్ల కారణంగా వ్యాపిస్తున్న దుర్గంధం వల్ల రైతులు వ్యవసాయ పనులు నిర్వహించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలువ నీరు కలుషితమవుతుందనే ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. అలాగే కాలువలో చేపల వేటపై ఆధారపడే మత్స్యకారులు కూడా ఈ ఘటనతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం గతంలోనూ కొందరు పౌల్ట్రీ ఫారాలు, చికెన్ సెంటర్ ల నిర్వాహకులు కోళ్ల వ్యర్థాలను, మృత కోళ్లను ఈ ప్రాంతంలో పడవేయగా గ్రామస్థులు అడ్డుకుని హెచ్చరించారు. అయినప్పటికీ మరోసారి ఇదే తరహా ఘటన చోటుచేసుకోవడం అధికారుల పర్యవేక్షణ లోపాన్ని సూచిస్తోందని వారు విమర్శిస్తున్నారు. పశు సంవర్ధక శాఖ నిబంధనల ప్రకారం మృత కోళ్లను శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం చేయాల్సి ఉండగా వాటిని నీటి వనరులు, బహిరంగ ప్రదేశాల్లో పడవేయడం వల్ల నీటి కాలుష్యంతో పాటు అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజారోగ్యానికి ముప్పుగా మారే ఇలాంటి చర్యలను ఉపేక్షించరాదని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి, పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి మృత కోళ్లను తొలగించి పరిసర ప్రాంతాలను శుభ్రపరచాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఈ ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం, ఎన్నికల హామీల అమలు కోరుతూ జిల్లా కలెక్టర్‌కు హెచ్ ఎం ఎస్ వినతిపత్రం

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూన్ 03**



మంచిర్యాల, జిల్లా హింద్ మజ్దూర్ సభ (హెచ్ ఎం ఎస్) అనుబంధ హెచ్ ఎం ఎస్ ఆటో డ్రైవర్స్ యూనియన్, మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు మరియు సంక్షేమ చర్యల కోసం జిల్లా కలెక్టర్ వారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హెచ్ ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ. 12,000 ఆర్థిక సహాయం, ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఇంటి స్థలాల కేటాయింపు, ఆటో నగర్‌ల ఏర్పాటు వంటి పలు హామీలు ఇచ్చిందని, అయితే ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు వాటిని అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఉచిత బస్సు పథకం కారణంగా ఆటోలకు గిరాకీ గణనీయంగా తగ్గిపోయి ఆటో డ్రైవర్ల జీవనోపాధి దెబ్బతిన్నదని తెలిపారు. మరోవైపు పెరుగుతున్న ఇంధన ధరలు, వాహనాల నిర్వహణ ఖర్చులు, బ్యాంకు రుణాల భారం కారణంగా ఆటో డ్రైవర్లు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఆటో డ్రైవర్‌కు వార్షికంగా రూ. 12,000 ఆర్థిక సహాయం అందించడం, ప్రత్యేక ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఇంటి స్థలాల కేటాయింపు, ఆటో నగర్‌ల నిర్మాణం, గుర్తింపు కార్డుల జారీ, ప్రమాద మరియు ఆరోగ్య బీమా, ఆటో కార్మికుల పిల్లలకు విద్యా సహాయం, ఆటో స్టాండ్ల వద్ద మౌలిక వసతుల కల్పన, వృద్ధాప్య పింఛన్, తక్కువ వడ్డీ రుణాలు తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ వారికి సమర్పించినట్లు తెలిపారు. జిల్లాలో వేలాది మంది ఆటో డ్రైవర్లు మరియు వారి కుటుంబాలు ఈ వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నందున ప్రభుత్వం వారి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి షఫీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్ ఎం ఎస్ ఆటో డ్రైవర్స్ యూనియన్. తగురం శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్ ఎం ఎస్ ఆటో డ్రైవర్స్ యూనియన్. కర్ణకంటి రవీందర్ హెచ్ ఎం ఎస్ జిల్లా నాయకులు, కలవాలా అంజన్న సీనియర్ ఆటో యూనియన్ నాయకులు మరియు ఆటో డ్రైవర్లు పల్లపు శ్రీనివాస్ .చల్లా సురేష్. అనంతుల మహేష్. రాజుగారి మహేష్. తాజ్ బాబా సంతు స్టాలిన్ మహేందర్ సాయి మహేష్ పల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పటాన్ చేరు జూన్ 3 (ప్రజా తీర్పు)**

దాదాపు పాతికేళ్ల తర్వాత తమ బాల్య స్నేహితులు, చదువు చెప్పిన గురువులను ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థుల ఆనందానికి అవధులు లేకపోయాయి. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, గురువుల ఆశీస్సులు పొందుతూ జిన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-2001 విద్యా సంవత్సరం విద్యార్థులు నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. మాధారం శివారులోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమం ఆప్యాయత, అనుబంధాలకు ప్రతీకగా నిలిచింది. దాదాపు 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న సహాధ్యాయులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. పాఠశాల రోజుల్లో జరిగిన సరదా సంఘటనలు, తరగతి గదుల అనుభవాలు, క్రీడా పోటీలు, వార్షికోత్సవాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సందడిగా గడిపారు. కొందరు తమ వద్ద భద్రపరచుకున్న పాత ఫొటోలను చూపించుకుంటూ ఆ రోజుల మధుర క్షణాలను మరోసారి ఆస్వాదించారు. ఈ సందర్భంగా తమ జీవితాలకు బాటలు వేసిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. గణితశాస్త్ర ఉపాధ్యాయులు అనంతరెడ్డి, ఆంగ్ల ఉపాధ్యాయులు యాదగిరి, కృష్ణారెడ్డి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బిక్షపతి, తెలుగు ఉపాధ్యాయులు శర్మలను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. గురువుల పట్ల తమకున్న గౌరవం, ప్రేమను చాటుకుంటూ వారి ఆశీస్సులు పొందారు. పూర్వ విద్యార్థులలో పలువురు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవడం గురువులకు ఆనందాన్ని కలిగించింది., ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న తమ శిష్యులను చూసి ఉపాధ్యాయులు గర్వం వ్యక్తం చేశారు. "విద్యార్థుల విజయమే గురువులకు నిజమైన గౌరవం" అని పేర్కొంటూ, జీవితంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. విద్యార్థి దశలో గురువులు అందించిన మార్గదర్శకత్వం తమ జీవితాన్ని తీర్చిదిద్దిందని పలువురు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. క్రమశిక్షణ, విలువలు, సమాజపట్ల బాధ్యత వంటి అంశాలను గురువుల నుంచే నేర్చుకున్నామని గుర్తు చేసుకున్నారు. తమపై గురువుల ప్రేమాభిమానాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ, భవిష్యత్తులో కూడా ఇటువంటి సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించారు. సుమారు 80 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్న ఈ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఆత్మీయతకు, గురు-శిష్య, బంధానికి ప్రతీకగా నిలిచాయి. పాతికేళ్ల తర్వాత కలుసుకున్న ఈ కలయిక అందరి హృదయాలను హత్తుకుని, మరపురాని అనుభూతులను మిగిల్చిందని గురువుల ఆశీస్సులు, స్నేహితుల అనుబంధాలు జీవితాంతం తమతోనే ఉంటాయని పూర్వ విద్యార్థులు భావోద్వేగంగా పేర్కొన్నారు.



# ఆసరా & చేయూత పెన్షన్ల లబ్ధిదారులకు లైవ్ అథెంటికేషన్ ప్రక్రియను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్

**నర్సంపేట జూన్ 3 (ప్రజా తీర్పు)**

నేడు నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 24 ట 25వ వార్డులోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందుతున్న ఆసరా చేయూత పెన్షన్ల లబ్ధిదారులకు లైవ్ అథెంటికేషన్ ప్రక్రియను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ స్థానిక 24వ వార్డు కౌన్సిలర్ బత్తిని రాజేందర్ ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ. బోగస్ పెన్షన్ల దుర్వినియోగాన్ని అరికట్టడానికి,మరణించిన వారి పేర్లను తొలగించడానికి ఈ ప్రక్రియకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు.. లబ్ధిదారులుతమ ఆధార్ కార్డు,పెన్షన్ కార్డులతో సంబంధిత శిబిరాలకు హాజరు కావాలని జూన్ 15 లోగా లై వ్ అథెంటికేషన్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనర్హులను తొలగించడం ద్వారా..కొత్త పారదర్శకత తీసుకురావడం జరుగుతుందని.. తద్వారా అర్హులైన కొత్త వారికి పెన్షన్లు మంజూరు చేయడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని అన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పొన్నాల మనీషా ప్రకాష్,వార్డు ఆఫీసర్ సుష్మ, మున్సిపల్ అధికారులు,ఆసరా పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు

# నష్టపోయిన రైతుని ఆదుకోవాలి, ఏకే ఎం ఎస్ మండల కార్యదర్శి గౌని మల్లేష్



**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) () జూన్ 3**

గార్ల స్థానిక మండల పరిధి మద్ది వంచ లో అర్ధరాత్రి గుర్తుతెలిసిన వ్యక్తులు పామాయిల్ తోటకు నిప్పు పెట్టారు దాదాపు రెండు ఎకరాలు నష్టం జరిగింది ఈ విషయం తెలుసుకున్న ఏకేఎంఎస్ నాయకులు పామాయిల్ తోటను సందర్శించి ఈ సందర్భంగా ఏకేఎంఎస్ మండల కార్యదర్శి గౌని మల్లేశం మాట్లాడుతూలి... ములు పూరి సుజాతమ్మ పామాయిల్ తోట పాటు పక్కనే ఉన్న గౌడి మంగయ్య మామిడి చెట్లు కూడా ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం వల్ల పామాయిల్ తోట పూర్తిగా దగ్ధమైంది కావున అధికారులు పరిశీలించి నష్టపోయిన రైతునే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో శ్రీరాములు,వెంకన్న ,రోశయ్య , గుంశ ,తదితరులు పాల్గొన్నారు

# రైతాంగ సమస్యలుపరిష్కరించాలి

- రైతులకు ఎరువులు అందుబాటులోకి తీసుకురావాలి
- బుర్ర వెంకన్న, ఏ. ఐ. యూ.కేఎస్ జిల్లా అధ్యక్షులు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) జూన్ 03**




ఇల్లందు :వ్యవసాయ కూలీలు, రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోరుతూ ఏఐయుకేఎస్ (అఖిల భారత ఐక్య రైతు సంఘం) ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఏఐయూకేఎస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న మాట్లాడుతూ రైతులకు అన్యాయంగా విధించిన రుణాలు, వడ్డీలు రద్దు చేయాలనీ, సబ్సిడీపై రైతాంగానికి వ్యవసాయ పనిముట్లు అందజేయాలని, సీజన్ సమీపిస్తున్నందున అవసరమైన ఎరువులు, నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని, నకిలీ విత్తనాలు నియంత్రించాలని కోరారు. పంటలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర ఎం. స్. పి అమలు చేయాలనీ, రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులుఅందుబాటులో ఉంచాలనీ,పంట నష్టపోయిన రైతులకు తగిన పరిహారం చెల్లించాలనీ, రైతు, వ్యవసాయ కూలీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలనీ, విద్య, వైద్యం, ఉపాధి వంటి ప్రాథమిక సదుపాయాలు గ్రామీణ ప్రాంతాల్లో మెరుగుపరచాలనీ, స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని కోరారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ప్రజలందరూ ఐక్యంగా ముందుకు వచ్చి ఏఐయూకేఎస్ ఉద్యమానికి మద్దతు ఇవ్వవలసిందిగా కోరారు. సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి నీటి సౌకర్యం కల్పించాలనీ, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, రైతాంగానికి 24 గంటల ఉచిత కరెంటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఏఐయుకేఎస్ మండల కమిటీ నాయకులు బానోత్ వీరన్న, ఇర్ప వెంకన్న, చిత్తులూరి బాలస్వామి, మోడెం రాంబాబు, బండి నారాయణ, వజ్జా వీరభద్రం, శ్రీరామ్ సంపత్, భూక్య శీను తదితరులు పాల్గొన్నారు



# రైతులంతా సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలి

- మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి)జూన్ 03:**

రైతులంతా సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల వ్యవసాయాధికారి కమల మహేష్ సూచించారు. మండలంలోని కొత్తపేట గ్రామం లో "ఖేత్ బచావో అభియాన్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరికొయ్యలు కాల్చడం వల్ల జరిగే అనర్థాలను రైతులకు వివరించారు. రైతులు వరికొయ్యలు కాల్చకుండ , దుక్కిలో కలియ దున్నడం వల్ల గడ్డి మురిగి పోతుందని తెలిపారు. అలాగే ప్రతి రైతులు తమ భూములకు మట్టి పరీక్ష చేయించుకోవాలని, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు దృష్టి సారించాలని సూచించారు. మార్కెట్ లో డిమాండ్ ఉన్న సన్న రకం వరిని సాగు చేయాలని కోరారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఈ సంవత్సరం వర్షాలు తక్కువ పడే అవకాశం ఉన్నందున తక్కువ గ్రౌండ్ వాటర్ వున్న రైతులు వరికి బదులుగా ఆరు తడి పంటలు వేసుకోవాలని సలహానిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి , కొత్తపేట క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిణి కె. మౌనిక, పంచాయతీ కార్యదర్శి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలలో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి

## అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి విజయ్ డిమాండ్

**నర్సంపేట జూన్ 3 (ప్రజాతీర్పు)**



నర్సంపేట పట్టణంలోని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్న ప్రైవేట్ పాఠశాలల ఫీజులను అరికట్టేతందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు విద్యా వ్యాపారమే పరమ వదిగా సాగుతున్న ప్రైవేటు విద్యాసంస్థల ధన దహానికి సామాన్య మధ్యతరగతి తల్లిదండ్రులు బలైపోతున్నారని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజుల పేరుతో ప్రవేట్ స్కూల్ యజమాన్యులు తల్లిదండ్రుల మానసికంగా ఆర్థికంగా ఇబ్బందుల గురి చేస్తున్నారని మండిపడ్డారు విద్యా ప్రమాణాలను పెంచడం పక్కన పెట్టి కేవలం లాభార్జాన్ని దేహంగా విద్యా వ్యవస్థను నడుపుతున్నారని విమర్శించారు ప్రభుత్వం అనుమతులు లేకుండా విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల ప్రాంగణంలోనే పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ టై బెల్టు యూనిఫామ్ లను విక్రయిస్తూ ప్రైవేటు యజమాన్యులు దోపిడీకి తెర లేపుతున్నాయని మండిపడ్డారు బయట మార్కెట్ కంటే రెట్టింపు ధరలకు ఈ వస్తువులను పాఠశాలల్లోనే కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకురావడం అన్యాయమని అన్నారు కళ్ళ ముందే ఇంతటి దోపిడీ జరుగుతున్న విద్యాశాఖ అధికారులు నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటోనని ఆయన ప్రశ్నించారు ప్రైవేటు పాఠశాలలలో ఫీజులను క్రమబద్ధీకరించడానికి తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక బలమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని నిబంధనలు ఉల్లంఘించిన స్కూల్ క్యాంపస్లలో పుస్తకాలు యూనిఫామ్ లు విక్రయిస్తున్న విద్యాసంస్థలపై అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి ప్రతి పాఠశాలలో ఫీజుల వివరాలను నిబంధనలను పారదర్శకంగా బోర్డులపై ప్రదర్శించేలా చూడాలి సామాన్యునికి విద్యను దూరం చేస్తున్న ఇటువంటి వ్యాపార ధోరణిపై విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి తనిఖీలు చేపట్టాలని పాలకుర్తి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

# బోడుప్పల్లో కీర్తిశేషులు ఈతకోట గోపాలకృష్ణ జయంతి

## గోపాలకృష్ణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించిన నత్తి మైసయ్య.

**బోడుప్పల్, జూన్ 3 ( ప్రజాతీర్పు )**



తెలంగాణ ఉద్యమ కారుడు, అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యుడు కీర్తిశేషులు ఈతకోట గోపాలకృష్ణ 36వ జయంతి కార్యక్రమాన్ని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో బోడుప్పల్ అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల కృష్ణ చిత్రపటానికి పుష్పాం జలి ఘటించి నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, అంబేద్కర్ ఆశయాలను ఆకాం క్షలను భావిత రాలకు అందిం చాలని లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తూ అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యుడిగా కీర్తిశేషులు గోపాలకృష్ణ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎంకిర్యాల లక్ష్మీ నరసయ్య, అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు గరుగుల యాకయ్య, యేసురాసు, రాపోలు వెంకటేష్, భవన నిర్మాణ కార్మికులు నిడమనూరు బ్రహ్మయ్య, జడ శ్రీనివాస్, రామకృష్ణ కొండయ్య, వల్లపు శీను మాలాద్రి, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.



# పుష్కరాలకు అవసరమైన నిధులు సమకూర్చుతాం..

- పుష్కరాల సమీక్ష సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 3.**

2027 లో నిర్వహించే గోదావరి పుష్కరాలకు అవసరమైన నిధులు తీసుకువస్తానని భక్తులకు ఎక్కడ అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలపై బుధవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో పాటు రోడ్లు భవనాల శాఖ అధికారులు, పంచాయతీరాజ్, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం బడ్జెట్ల లో వెయ్యి కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాలకు కేటాయించిన పుష్కరాల నిధుల్లో జగిత్యాల జిల్లా రూ. 117 .08 కోట్లు కేటాయించినట్లు మంత్రి అడ్లూరి తెలిపారు. మొదటి విడుదల కేటాయించిన నిధుల్లో ధర్మపురిలో అభివృద్ధి పనులకు రూ. 83.07 కోట్లు కోటిలింగాలకు రూ. 34. 01 కోట్లు కేటాయించినట్లు మంత్రి వివరించారు. ధర్మపురికి ఇరిగేషన్ శాఖ ద్వారా రూ. 22.02 కోట్లు, రోడ్లు భవనాల శాఖ ద్వారా రూ. 25.08 కోట్లు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ. 25.07 కోట్లు, దేవాదాయ శాఖ ద్వారా రూ.10 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. కోటిలింగాలకు నీటి పారుదల శాఖ ద్వారా రూ 16.01 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ. 8 కోట్లు దేవాదాయ శాఖ ద్వారా రూ. 10 కోట్లు టైర్ వన్ లో విడుదలైనట్లు మంత్రి వివరించారు. ఇందుకు సంబంధించిన టెండర్లు త్వరలోనే పూర్తి అవుతాయని మంత్రి తెలిపారు. భక్తుల సౌకర్యం కోసం చేపట్టాల్సిన పనులను అంచనాలు వేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఎందుకు సంబంధించిన నిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి విడుదలయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.



# మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ను కలిసిన నూతన డీఆర్వో కె.వై. ప్రసాద్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 3.**

జగిత్యాల జిల్లా డీఆర్వో (జిల్లా రెవెన్యూ అధికారి)గా ఇటీవల నియమితులైన కె.వై. ప్రసాద్ బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిపాలన, రెవెన్యూ శాఖ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారాలపై పారదర్శకంగా, భాద్యతాయుతంగా వ్యవహారించాలని జిల్లా అభివృద్ధి, ప్రజలకు సమర్ధవంతమైన సేవలందించడంలో రెవెన్యూ యంత్రాంగం కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా పరిపాలన లక్ష్యాల సాధనకు పూర్తి స్థాయిలో సహకరిస్తూ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని డీఆర్వో కె.వై. ప్రసాద్ తెలిపారు.



# కొమిరెడ్డి సేవలు మరువలేనివి: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ఏడాదిలోపు రాములు, జ్యోతక్క విగ్రహాల ఏర్పాటు చేస్తాం

**మెట్‌పల్లి జూన్ 03 (ప్రజాతీర్పు)**

న్యాయవాదిగా, రాజకీయ నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంత ప్రజలకు మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు అందించిన సేవలు మరువలేనివని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.బుధవారం మెట్‌పల్లిలో నిర్వహించిన కొమిరెడ్డి రాములు జయంతి వేడుకలకు మంత్రి అడ్లూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా కొమిరెడ్డి రాములు, జ్యోతక్క విగ్రహాల ఏర్పాటుకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.రాములు కుటుంబ సభ్యులు సూచించిన ప్రదేశంలో వచ్చే జయంతి నాటికి విగ్రహాల ఏర్పాటు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌తో పాటు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి నర్సింగరావు పర్యవేక్షణలో విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన పనులను చేపట్టాలని సూచించారు. వచ్చే జయంతి వేడుకల నాటికి విగ్రహాల ఏర్పాటు ప్రక్రియ పూర్తవాలని మంత్రి ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నందయ్యతో పాటు కోరుట్ల నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాటి పీడకలను మించిన ఎల్ నినో !

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు బైంసా) జూన్ 3**



ఎల్ నినోకు సంబంధించి వాతావరణం శాస్త్రవేత్తల ఆందోళనలే,నిజమవుతున్నాయి. ఏడాది సూపర్ ఎల్ నినో ఏర్పడటమే కాదు. అది గతంలో ఊహించినదాని కన్నా బలంగా ఉండొచ్చని ప్రభల సాంకేతాలు వెలువడు తున్నాయి. విధ్వాన్సకర పోకడకు కారణమవుతున్న పసిఫిక్ మహాసముద్ర ఉపరితల జలాల ఉష్ణోగ్రతల్లో పెరుగుదల. మొదట అంచన వేసిన దానికన్నా ఎక్కువగా ఉండొచ్చు అని పరిశోధకులు చెబుతున్నారు. సగటు కన్నా 2.5 డిగ్రీల సెల్సియస్ మేర అధికంగా ఉండొచ్చని మొదట భావించగా ఇప్పుడు అది 3 డిగ్రీలను కూడా మించి పోవచ్చని కొన్ని అంచనాలు హెచ్చరిస్తున్నాయి. దీంతో వాతావరణానికి సంబంధించి సాంప్రదాయ తీరుతెన్నులని పూర్తిగా తారుమారు కావచ్చు అనిఆందోళనలు,వ్యక్తమవుతున్నాయి. దాదాపు 150 ఏళ్ల కిందట మహా కరువుకు బీజం వేసిన సూపర్ ఎల్ నినో కన్నా శక్తివంతమైన వాతావరణ పోకడ ఈ దాఫా ఉండొచ్చు అన్న అంచనాలు ఉన్నాయి. రుతుపవనాలు, వ్యవసాయంపై ఎక్కువగా ఆధారపడే భారత్ వంటి దేశాలపై దీని ప్రభావం ఎక్కువగా ఉండొచ్చని పేర్కొంటున్నారు. ఇప్పటికే ఎల్ నినో కారణంగా ఉష్ణోగ్రతలు పెరగడం, ఋతుపవనాల రాకలో జపం వంటివి తలెత్తాయి. పచ్చిమాసియా సంక్షేమంతో ఇప్పటికేఎదురుతున్నఇంధన, ఎరువుల ఇబ్బందులకు ఇది అధ్యం పోయవచ్చని ఆందోళననువ్యక్తమవుతున్నాయి.

## ఏమిటి పోకడ ప్రస్తుతం ఏమవుతుంది?

ఎల్ నినో సహజ వాతావరణ చక్రం! ఉష్ణ మండల పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితల జలాలు తీవ్రస్థాయిలో వేడెక్కడం వల్ల ఇది ఉత్పన్నమవుతుంది దీని వల్ల ప్రపంచ వ్యాప్తంగా గాలుల పోకడ అసాధారణ రీతిలో మారిపోతుంది.ప్రస్తుతం పసిఫిక్ లోని నిర్దిష్ట ప్రాంతంలో ఉపరితల జలాల ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. ఫలితంగా ఎల్ నినో పరిస్థితులు ఏర్పడుతున్నాయి. జూన్ ఆగస్టు మధ్యలో ఇది రూపు దిద్దుకోవడానికి 80 శాతం. నవంబర్ లోగా ఏర్పడటానికి 90 శాతం ఉందని అంతర్జాతీయ అంచనాలు చెబుతున్నాయి. నవంబరు నుంచి జనవరి మధ్యలో అది సూపర్ ఎల్ నినోగా రూపాంతరం చెందడానికి అవకాశం పెరుగుతుంది. పసిపిక్ జలాలు త్రివంగా వేడెక్కడం వల్ల ఆ మహా సాగరానికి ఎగువన ఉన్న గాలి ఉష్ణోగ్రత సాధారణంగా కాన్న 2-3 డిగ్రీల సెల్సియస్ మేర ఎక్కువగా పెరగవచ్చు. ఆ వేడిగాలి వాతావరణంలో పైకి లేచి,దిగువన శూన్యన్నీ ఏర్పరుస్తుంది. దీంతో అధిక పీడనం కూడిన శీతల ప్రాంతం కాస్తా.. వేడిగాలితో కూడిన అల్పపీడన ప్రాంతం గామారుతుంది. అల్పపీడన ప్రాంతంగా మారిన శూన్యంలోకిప్రపంచంవ్యాప్తంగా ఇతర ప్రాంతాల్లో ఉన్న చల్లటి గాలి చొచ్చుకువస్తుంది.ఇది ప్రమాదకరం. ఎందుకంటే ఆసియా , ఆస్ట్రేలియా వైపు ప్రయాణించే పసిపిక్ శీతల గాలులు తమ వెంట నీటి ఆవిరి, ఋతు పవనాలనూ తీసుకొచ్చి.. వేసవితో వేడెక్కిన భూభాగాలను చల్లబరిచి, ఉపశమనం కల్పించాలి. ఎల్ నినో కారణంగా గాలి కదలికలు తరుమ రువుతాయి. రుతు పవనలు, శీతల తేమతో కూడిన గాలుల్లో చాలా భాగం.. ఉత్తర, దక్షిణ అమెరికా లోని పశ్చిమ తీర ప్రాంతాల వైపు మళ్ళుతాయి.



కపిల్ వాగ్మారే సిఆర్ కే,
సీనియర్ పాత్రకేయులు
9640414188

## అన్నీ సార్లు ఎల్ నినోదే విజయం కాదు..

ఎల్ నినో పర్యవసానాలు పుడమి అంతటా ఉంటాయి కొన్ని ప్రాంతల్లో కరవు, అసాధారణ ఉష్ణోగ్రతలు చోటుచేసుకుంటాయి. మరికొన్నిప్రాంతలను భారీ వర్షాలు, వరదలు ముంచెత్తుతాయి. భారత్ లో కొన్ని సార్లు ఇవి వర్షలపై ప్రబావం చూపలేదు.గత కొన్నీ దశబ్దల్లో తలెత్తిన 17 ప్రధాన ఎల్ నినో ఘటనల్లో కనీసం ఐదుసార్లు సాధారణ లేదా అధిక వర్షాలు కురిషాయి.సానుకూల ఇండియన్ ఓషన్ డైపోల్ (ఐ వోడి) ఇందుకు కారణం. ఈసారి కూడా ఐఒడి కరుణించొచ్చని, శాస్త్రవేత్తలు ఆశభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఏమిటి ఎల్ నినో..

పశ్చిమ, తూర్పు హిందూ మహా సముద్ర ప్రాంతాల్లో నె లాకొనే ఉష్ణోగ్రత వైరుధ్యాలను ఐవొడిగా పేర్కొంటారు.ఇది ప్రస్తుతం తటస్థ స్థితిలో ఉంది. ఈ వర్షకాలం చివర్లో అది సానుకూల స్థితికి మరొచ్చునని అంచనా. ఇది సానుకూల స్థితిలో ఉంటే ఇండోనేషియా వద్ద ఉన్న జలాలు సాధారణం కన్నా చల్లగా,పశ్చిమ హిందూ మాహా సముద్రం వద్ద వేడిగా ఉంటాయి. ఫలితంగా భారత్ కు తేమ ఎక్కువగా వస్తుంది. దీనివల్ల వర్షాలు కొంత పెరుగుతాయి.

## మహకరువుకు బీజం వేసిన సూపర్ ఎల్ నినో..

సూపర్ ఎల్ నినో కారణంగా తలెత్తిన పరిణామాలతో 1876-78 లో భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తీవ్ర కరవు రాజ్యమేలింది. వర్షల్లేక నదులు, రిజర్వాయర్లు ఎండిపోయాయి. ఆహారో ఉత్పత్తి దెబ్బతిని ఆకలి కేకలు మిన్నంటాయి. భారత్, అగ్నేయేషియ , దక్షిణ అమెరికా లోని ఉత్తర భాగం ,దక్షిణ , తూర్పు ఆఫ్రికా లో విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. నాడు ప్రపంచ వ్యాప్తంగా క్షుద్బుధతో 3-5 కోట్ల మంది బలయ్యారు. భారత్ లో మద్రాస్, హైదారాబాద్, బాంబే, ప్రాంతాల్లో దాని తీవ్రత ఎక్కువగా కనిపించింది.ఆ కరవు రక్కసి కోరల్లో చిక్కి దేశంలో 56 లక్షల నుంచి 96 లక్షల మంది ప్రాణాలు కోల్పోయి ఉంటారని అంచనా. నాటితో పోలిస్తే వర్ష పాత లోటును తట్టుకోవడంలో భారత్ చాలా పురోగతి సాధించింది.సాగు విస్తీర్ణం, వ్యవసాయ విధానాలు మెరుగుపడ్డాయి.ఆహార ధాన్యాల నిల్వలు భారీగానే ఉన్నాయి.అయిన సూపర్ ఎల్ నినోకు తగ్గట్టుగా అప్రమత్తత, పకడ్బందీగా ప్రణాళికలు అవసరమని నిపుణులు చెబుతున్నారు.

**పసిఫిక్ జలాల్లో ఉష్ణోగ్రత పెరుగుదల ..**
**0.5 డిగ్రీల సెల్సియస్ మించితే బలహీన ఎల్ నినో**
**2 డిగ్రీల సెల్సియస్ మించితే బలమైన లేదా సుపర్ ఎల్ నినో**



# జవహర్ బాల్ మంచ్ జిల్లా కోఆర్డినేటర్‌గా దేవి లక్ష్మీనరసయ్య నియామకం

**దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్, జూన్ 3**

టీపీసీసీ అనుబంధ సంస్థ జవహర్ బాల్ మంచ్ (జేబీఎం) పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్‌గా దేవి లక్ష్మీనరసయ్య నియమితులయ్యారు. ఈ మేరకు జవహర్ బాల్ మంచ్ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి కోఆర్డినేటర్ ప్రవీణ్ బాబు బీరుకూరి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రాన్ని రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా దేవి లక్ష్మీనరసయ్య అందుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ, జవహర్ బాల్ మంచ్‌ను జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర నాయకత్వానికి, కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. యువత, విద్యార్థులను కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల వైపు ఆకర్షించడంతో పాటు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. దేవి లక్ష్మీనరసయ్య నియామకంపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకే అక్రిడిటేషన్లు ఇవ్వాలి

- సమాచార శాఖ మంత్రి పొంగులేటిని కోరిన బందెల రాజశేఖర్

**హైదరాబాద్, జూన్ 3 (ప్రజా తీర్పు)**



రాష్ట్రంలో వాస్తవంగా విధులు నిర్వహిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు.ఇటీవల నిర్వహించిన జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రథమ మహాసభలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.చిన్న, మధ్యతరహా, పెద్ద పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల మధ్య ఎలాంటి వివక్ష చూపకుండా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు.జర్నలిస్టులు కాకపోయినా అక్రిడిటేషన్లు పొందిన వారిని గుర్తించి వాటిని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ఈ నెల 15వ తేదీలోపు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియను పూర్తి చేసి, జర్నలిస్టులకు బస్సు పాస్‌లు అందేలా జిల్లా కలెక్టర్లు, డీపీఆర్‌వోలకు తగిన ఆదేశాలు జారీ చేయాలని మంత్రిని కోరారు.జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించగా, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సహకరించాలని బందెల రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు.

## పార్టీ పిలుపునిస్తే చాలు..

# అందరికంటే ముందే కదిలే అంకితభావం

- సమస్య ఏదైనా, ఎవరికైనా.. ముందుండి గళం విప్పే ధీశాలి: జుజ్జురపు శ్రీరామ్ మూర్తి

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, జూన్ 3(ప్రజా తీర్పు )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్నారు బీఆర్ఎస్ పార్టీ కీలక నాయకుడు, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి జుజ్జురపు శ్రీరామ్ మూర్తి . స్థానికంగా 'దళిత ముత్యం'గా, నిఖార్సైన నాయకుడిగా పేరుగాంచిన ఆయన.. మానవత్వం, మృదు స్వభావానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారు. రిటైర్మెంట్ తర్వాత ప్రశాంతంగా విశ్రాంతి తీసుకోవచ్చు కానీ , సమాజ సేవకై, పార్టీ బలోపేతానికై ఆయన అహర్నిశలు శ్రమిస్తున్న తీరు పార్టీ శ్రేణులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.

## పార్టీ మీటింగ్‌లలో అగ్రభాగం.. క్రమశిక్షణకు నిలువుటద్దం:

శ్రీరామ్ మూర్తిలో ఉన్న అత్యంత గొప్ప గుణం ఆయన సమయపాలన మరియు క్రమశిక్షణ. పార్టీ అధిష్టానం ఏ చిన్న పిలుపునిచ్చినా, మండల స్థాయిలో ఎలాంటి మీటింగ్‌లు ఉన్నా సరే.. వయసును సైతం లెక్కచేయకుండా అందరికంటే ముందుగా హాజరవ్వడం ఆయనకే సాధ్యం. కేవలం హాజరవడమే కాకుండా, సమావేశాల్లో పార్టీ బలోపేతం కోసం విలువైన సూచనలు చేస్తూ, కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతుంటారు. ఆయన హాజరయ్యారంటేనే అక్కడ ఒక పాజిటివ్ ఎనర్జీ వస్తుందని స్థానిక పార్టీ శ్రేణులు చెబుతుంటారు .



## సమస్యలపై రాజీలేని పోరాటం.. కార్యకర్తలకు కొండంత అండ:

మండలంలో ఎక్కడ, ఏ గ్రామంలో ప్రజలకు సమస్య వచ్చినా శ్రీరామ్ మూర్తి స్పందించే తీరు అమోఘం. ప్రజా సమస్యల పట్ల పూర్తి అవగాహనతో, అధికారుల ఎదుట నిలబడి గంభీరంగా మాట్లాడగల ధీశాలి ఆయన. పేద ప్రజల పక్షాన, ముఖ్యంగా దళిత, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఆయన గళం విప్పుతుంటారు. అలాగే పార్టీని నమ్ముకున్న ఏ ఒక్క కార్యకర్తకు కష్టం వచ్చినా.. "నేనున్నాను" అంటూ ముందుకొచ్చి కొండంత భరోసానిస్తారు. ఎటువంటి వర్గ రాజకీయాలకు, స్వార్థానికి తావు లేకుండా అందరినీ సమానంగా చూడటం ఆయన నైజం. "ఎంత ఎదిగినా ఒదిగి ఉండే స్వభావం ఆయనది. అటు యువతను వెన్నుతట్టి ప్రోత్సహిస్తూ, ఇటు పెద్దలను గౌరవిస్తూ అందరినీ కలుపుకుపోతారు. పదవులు ఉన్నాయా లేదా అనేది ఆయనకు ముఖ్యం కాదు.. జనం మధ్య ఉండటం, వారి సమస్యల కోసం మాట్లాడటమే ఆయనకు ముఖ్యం. రిటైర్మెంట్ తర్వాత కూడా పార్టీ పట్ల ఆయన చూపిస్తున్న ఈ అంకితభావం నేటి యువ కార్యకర్తలకు ఒక గొప్ప గైడ్ లాంటిది. అని స్థానిక నాయకులు ఎంతో గర్వంగా కొనియాడారు.

## పార్టీ బలోపేతానికి కార్యకర్తలకు ఒక మూలరాయి

యువత నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఇష్టపడే డైనమిక్ లీడర్ శ్రీరామ్ మూర్తి నాయకత్వాన్ని ఆదర్శంగా తీసుకుని, అశ్వారావుపేట మండలంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటాలను మరింత ఉధృతం చేస్తూ, రాబోయే రోజుల్లో పార్టీని తిరుగులేని శక్తుగా మార్చడానికి అందరం కలిసికట్టుగా, ఏకతాటిపై నడుస్తామని ఒక ప్రకటన ద్వారా కార్యకర్తలు మరియు ముఖ్య నాయకులు పూలబాట వేశారు. పార్టీకి కార్యకర్తలకి ఒక మూలరాయిగా ఉన్నాడు అని చెప్పటానికి సందేహం లేదు.. ఇకపోతే రాష్ట్ర పార్టీ నాయకత్వంతో మంచి సంబంధాలు కలిగి ఉన్న తన అభిమానులందరికీ సంతోషకరమైన విషయం.

# తెలంగాణ ఆవిర్భావానికి 12 ఏళ్లు.. ప్రజల ఆకాంక్షలు నెరవేరాయా?: సీపీఐ.

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) జూన్, 2:**



ఘట్‌కేసర్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘట్‌కేసర్ జీహెచ్‌ఎంసీ సర్కిల్ పరిధిలోని పోచారం డివిజన్ కేఎల్ మహేంద్రానగర్ కాలనీలో సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సీపీఐ నాయకుడు కామ్రేడ్ ఎల్లయ్య జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కల్లూరి జైచంద్ర మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 వసంతాలు పూర్తయినా ప్రజల ఆకాంక్షలు పూర్తిస్థాయిలో నెరవేరలేదన్నారు. రాష్ట్ర ఏర్పాటు తమ వల్లే జరిగిందని చెప్పుకున్న అప్పటి టీఆర్ఎస్, నేటి బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో, పేదల సొంతింటి కలను సాకారం చేయడంలో, రైతు సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. అన్ని రంగాల కార్మికుల సమస్యలు, నిరుద్యోగుల ఆవేదన, ఉద్యోగ నియామక పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి శాపంగా మారాయని అన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయడంలో వైఫల్యం చెందడంతో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కూడా అణచివేయడం వల్లే బీఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలకుల తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకుని ప్రజా సేవకులుగా పనిచేయాలని, లేకపోతే ప్రజాపాలనకు అర్థం ఉండదని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో విశిష్ట పాత్ర పోషించిన తెలంగాణ ముద్దుబిడ్డ, రచయిత, కవి, గాయకుడు, ఉద్యమకారుడు అందెశ్రీ మరణానంతరం ఇప్పటివరకు స్మృతివనం ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని అన్నారు. వెంటనే అందెశ్రీ స్మృతివనం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె. అన్వర్ పాషా, చౌదరి రాము, శ్యామ్, ఎల్లయ్య, యాదగిరి, రాజు, బాలనరసింహ, రవి, విజయ, పద్మ, ప్రమీల, రాజేశ్వరి, శ్రీను, కిష్టయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో వేగం పెంచాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**(నారుకట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) జూన్ 3**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనుల్లో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వీటీఏడీఏ (వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ) ఆద్వర్యంలో రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదాన సత్రం, బద్ది పోచమ్మ ఆలయం అభివృద్ధి పనులు, ప్రధాన రోడ్డు విస్తరణ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిపై ఆర్ అండ్ బీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగంగా పూర్తి చేయడంపై అధికారులకు పలు సూచనలు చేశారు. రాజన్న ప్రధాన ఆలయ విస్తరణ, ఇతర ప్రతి అభివృద్ధి పనికి సంబంధించి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. పనుల్లో వేగం పెంచాలని, అవసరమైన పనివారి సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు. రాజన్న ఆలయం నుంచి మూల వాగు బ్రిడ్జి వరకు కొనసాగుతున్న ప్రధాన రోడ్డు విస్తరణ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. పనుల పురోగతి, పూర్తి చేయడం పై వేములవాడ మున్సిపల్ అధికారులను ఆరా తీశారు. పనులు వేగంగా పూర్తి చేసి.. వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. రాజన్న, బద్ది పోచమ్మ ఆలయాల విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదానం సత్రం నిర్మాణ పనులు, రోడ్డు విస్తరణ పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారో గడువు తేదీ ఇవ్వాలని ఆయా శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సమావేశంలో ఆర్అండ్ బీ ఈఈ నరసింహాచారి, వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ఆలయ డిప్యూటీ ఈఓ భాస్కర్ శర్మ, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, వేములవాడ మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, టీపీఓ అన్సార్ పాల్గొన్నారు.

## రాచర్ల గొల్లపల్లిలో బడిబాట కార్యక్రమం

### ఉచిత విద్యకై ప్రభుత్వ పాఠశాలలో చేరండి

**ఎల్లారెడ్డిపేట, జూన్ 3 ప్రజాతీర్పు**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు సర్పంచ్ పాలకవర్గం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉచిత విద్యకై ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026- 27 విద్యా సంవత్సరంకుగాను ప్రతి ప్రైమరీ పాఠశాలలో నర్సరీ ఎల్కేజీ యూకేజీ విద్యను ప్రారంభించింది. అందుకు ఖరీదైన విద్యా కోసం ప్రైవేట్ పాఠశాల వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లల్ని చేర్పించినట్లయితే ఆర్థికంగా ఉపయోగపడుతుందన్నారు. అలాగే ఈ సంవత్సరం విద్యలో 10వ తరగతి పిల్లలు అత్యధిక మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాల పేరు తెచ్చినందుకు అభినందించారు. అదేవిధంగా గ్రామంలో ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చేర్పించినట్లయితే ఉచిత భోజనంతోపాటు ఉచితంగా వాటి పుస్తకాలు అందించి విద్యను నేర్పుతామని ఉపాధ్యాయులు విద్యార్థి తల్లిదండ్రులతో అన్నారు. సర్పంచ్ కొండ రమేష్ తో పాటు, ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రామడుగులో రెవెన్యూ సేవలకు బ్రేక్...

- వారం రోజులుగా ఖాళీగా తహసీల్దార్ పోస్టు..
- పెండింగ్‌లో వందలాది దరఖాస్తులు
- మార్కెట్ విలువల పెంపు వేళ
- భూ లావాదేవీలు, విద్యార్థుల సర్టిఫికెట్లు పెండింగ్
- ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించాలని ప్రజల విజ్ఞప్తి

**రామడుగు, జూన్03 (ప్రజాతీర్పు ప్రతినిధి)**




రాష్ట్ర ప్రభుత్వం త్వరలో భూముల మార్కెట్ విలువలను పెంచే అవకాశాలపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో రామడుగు మండలంలో తహసీల్దార్ పోస్టు సుమారు వారం రోజులుగా ఖాళీగా ఉండటం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. ఇటీవల తహసీల్దార్ రాజేశ్వరి బదిలీపై వెళ్లిన తర్వాత ఇప్పటివరకు కొత్త తహసీల్దార్‌ను నియమించకపోవడంతో పాటు విధుల్లో ఉన్న డిప్యూటీ తహసీల్దార్‌కు పూర్తి స్థాయి ఇన్‌ఛార్జి బాధ్యతలు, డిజిటల్ సిగ్నేచర్ అధికారాలు ఇవ్వకపోవడంతో రెవెన్యూ సేవలు ప్రభావితమవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. మార్కెట్ విలువలు పెరిగేలోపు భూముల కొనుగోలు, అమ్మకాలు, గిఫ్ట్ డీడ్లు, ఇతర రిజిస్ట్రేషన్ ప్రక్రియలు పూర్తి చేసుకోవాలని భావిస్తున్న దరఖాస్తుదారులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. విలువలు పెరిగిన తర్వాత రిజిస్ట్రేషన్ చార్జీలు, స్టాంప్ డ్యూటీ భారం పెరిగే అవకాశం ఉండటంతో ఆలస్యం వల్ల తమకు ఆర్థిక నష్టం వాటిల్లుతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు విద్యాసంస్థలు ప్రారంభం కానున్న తరుణంలో కుల, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలు, స్కాలర్‌షిప్‌లు, ఉన్నత విద్య ప్రవేశాలకు అవసరమైన ఇతర సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు ఎదురు చూస్తున్నారు. తహసీల్దార్ లేకపోవడంతో అనేక దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని సమాచారం. గ్రామీణ ప్రాంతాల్లో తహసీల్దార్ కార్యాలయం భూ వివాదాలు, వారసత్వ మార్పులు, రెవెన్యూ ధ్రువపత్రాలు, అత్యవసర పరిపాలనా సేవలకు కీలక కేంద్రంగా ఉంటుంది. అలాంటి కార్యాలయంలో కీలక అధికారి లేకపోవడం వల్ల ప్రతిరోజూ ప్రజలు కార్యాలయానికి వచ్చి నిరాశతో వెనుదిరుగుతున్న పరిస్థితి నెలకొంది. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల్లో సైతం ఈ అంశంపై ప్రజలు స్పందిస్తూ, మార్కెట్ విలువలు పెరగనున్న వేళ తహసీల్దార్ లేకపోవడం వల్ల భూ కొనుగోలుదారులు నష్టపోతున్నారు. జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి కొత్త తహసీల్దార్‌ను నియమించాలని లేదా డిప్యూటీ తహసీల్దార్‌కు పూర్తి స్థాయి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా పరిపాలన అధికారులు స్పందించి రామడుగు మండలంలో రెవెన్యూ సేవలు సాధారణ స్థితికి తీసుకురావాలని ప్రజలు, రైతులు, విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ధాన్యం పూర్తిగా కొనుగోలు చేయాలి

### రైతు రక్షణ సమితి హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి

**హుస్నాబాద్ జూన్ 03 ప్రజా తీర్పు**

ధాన్యం పూర్తిగా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రైతు రక్షణ సమితి హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి అన్నారు. బుధవారం రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడం వల్ల కొనుగోలు వేగవంతం కాలేదన్నారు. దీంతో రైతు అనేక ఇబ్బందులు పడ్డారని గతంలోనే రైతులకు సరైన ఎరువులు దొరకక రోజుల తరబడి ఫర్టిలైజర్ షాప్ ల వెంట తిరిగి అలసిపోయారన్నారు. మే నెల చివరి వారంలోని కొనుగోలు పూర్తి కావలసి ఉండేది. కానీ 15 రోజులు ఆలస్యం జరగడం వల్ల జూన్ మొదటి వారంలో వర్షాలు వచ్చే అవకాశం ఉందన్నారు. అందుకే మిగిలిన 10% ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

## కరీంనగర్- జగిత్యాల జాతీయ రహదారికి లైన్ క్లియర్

- కేంద్రం గ్రీన్ సిగ్నల్
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషితోనే కరీంనగర్ జగిత్యాల నేషనల్ హైవే
- ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, బండి సంజయ్ లకు కృతజ్ఞతలు తెలిపిన పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూన్ 3**



కరీంనగర్ - జగిత్యాల జాతీయ రహదారికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం అతిపెద్ద తీపి కబురు అందించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో జగిత్యాల - కరీంనగర్ జాతీయ రహదారిని (ఎన్ హెచ్-563) 4 వరుసలుగా (4-లైన్లు గా) విస్తరించేందుకు కేంద్ర క్యాబినెట్ అధికారికంగా ఆమోదం తెలిపింది. కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు కరీంనగర్ జగిత్యాల నేషనల్ హైవే నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రావు మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ జగిత్యాల నేషనల్ హైవే నిర్మాణం చేపట్టడం కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. బండి సంజయ్ కృషితోనే నేడు కరీంనగర్ జగిత్యాల జాతీయ రహదారి సాకారం అవుతుందన్నారు. ప్రధానంగా తెలంగాణలోని రెండు ప్రధాన రహదారుల విస్తరణకు (ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల, జగిత్యాల-కరీంనగర్) కలిపి మొత్తం రూ.?7,597.16 కోట్లను కేంద్రం కేటాయించిందని తెలిపారు. ఇందులో కేవలం జగిత్యాల-కరీంనగర్ సెక్షన్ కోసమే రూ.?2,395 కోట్లు ఖర్చు చేయనున్నారని తెలిపారు. దాదాపు 58 కిలోమీటర్ల పొడవుతో జగిత్యాల - కరీంనగర్ సెక్షన్‌ను( బిఓటి) పద్ధతిలో విస్తరించనున్నారని తెలిపారు. ఇందులో భారీ ట్రాఫిక్ ఉండే జనాభా ప్రాంతాలను తప్పిస్తూ కొత్తగా 34.96 కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్లు కూడా నిర్మించనున్నారని, ఈ హైవేపై వాహనాలు గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా డిజైన్ చేస్తున్నారనీ తెలిపారు. ముఖ్యంగా ఈ 4 లేన్ల రోడ్డు అందుబాటులోకి వస్తే జగిత్యాల - కరీంనగర్ మధ్య ప్రయాణ సమయం దాదాపు 45 నిమిషాల పాటు కలిసి వస్తుందని, ఈ హైవే విస్తరణ వల్ల జగిత్యాల, పోతారం, గంగాధర, కరీంనగర్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు ఉండవని అన్నారు. ఈ ప్రాజెక్ట్ పీఎం గతి శక్తి కింద రూపుదిద్దుకోవడం వల్ల కరీంనగర్, జగిత్యాల జిల్లాల సామాజిక, ఆర్థికాభివృద్ధికి, ముఖ్యంగా స్థానిక వ్యాపారాలకు, రైతులకు తమ ఉత్పత్తులను రవాణా చేయడానికి ఎంతో మేలు చేకూరనుందన్నారు.




## ఉద్యమకారుల ఆత్మ బలిదానాలతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు..

### నేటి కాంగ్రెస్ పాలనలో సంక్షేమం గుండు సున్నా

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) జూన్ ,3:**

పోచారం మున్సిపాలిటీ 8 వ డివిజన్ నారపల్లి చౌరస్తాలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మంగళవారం మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి ఆదేశానుసారం 14 వందల వంది మంది ఆత్మ బలిదానం ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్న తరుణంలో నేటి కాంగ్రెస్ పాలన వలన తెలంగాణ రాష్ట్రం అధోగతి చెందుత్న సంక్షేమం సున్న అవుతున్న సందర్భంగా నిరంకుషిని పాలను అంతమొందించాలని ప్రతిజ్ఞ చేసి భారత రాష్ట్ర సమితి జెండాను ఎగురవేసిన పోచారం మున్సిపల్ బి ఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మందాడి సురేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి మాజీ వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్ నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, ఘట్కేసర్ మండల్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమేష్ మాజీ కౌన్సిలర్ సుర్వి రవీందర్ మాజీ కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ మాజీ కోఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నలవెల్లి శేఖర్ ముదిరాజ్ మాజీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్ నాయకులు సామల సందీప్ రెడ్డి బద్దం జగన్మోహన్ రెడ్డి నర్రి కాశయ్య ఉద్యమకారుడు పంగా అయోధ్య రామయ్య అబ్బావతిని నరసింహ, కె ఎం రెడ్డి, మీసాల రాజేష్, బైరి ఐలయ్య, సుర్వి శ్రీనివాస్, నారపల్లి మాజీ సర్పంచ్ జాదవ్ శేష రావు, జితేందర్ నాయక్, సురివి శ్రీనివాస్ గౌడ్ సురేష్ నాయక్ లక్ష్మీనారాయణ నీరుడి శ్రీనివాస్, దుర్గారాజు శ్రీనివాస్ రెడ్డి షబ్బీర్ అలీ యోగానంద గౌడ్, మోటుపల్లి శ్రీనివాస్, కొమ్ము ప్రశాంత్ , సామల విజయభాస్కర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బూత్ కమిటీ మెంబర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఉద్యమకారులతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు.. నేటి కాంగ్రెస్ పాలన వలన తెలంగాణ అధోగతి పాలు

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) జూన్ ,3**

ఘట్కేసర్ మున్సిపాలిటీ 7 వ డివిజన్ ఔషపూర్ లో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మంగళవారంమేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి ఆదేశానుసారం 1400 మంది ఉద్యమకారుల ఆత్మ బలిదానం ఫలితం గా తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్న తరుణంలో నేటి కాంగ్రెస్ పాలన వలన తెలంగాణ రాష్ట్రం అధోగతి చెందుతున్న సందర్భంగా కర్కశకుని పాలను అంతమొందించాలని ప్రతిజ్ఞ చేసి భారత రాష్ట్ర సమితి జెండాను ఎగురవేసిన ఘట్కేసర్ మండల్ బి ఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కొట్టి శ్రీకాంత్ రెడ్డి దొంకని బిక్షపతి గౌడ్ మాజీ ఎంపీటీసీ ఎదగాని కృష్ణమూర్తి, మంకం రవి అల్లం శంకర్, బాలరాజ్, అబ్బోల్ల నాగేష్, చింతకింది వేణు, గోపాల్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, గనమల్ల మల్లేష్, చిలుగురి ఆనంద్ మాజీ ఉపసర్పంచి ఎలషాని ఐలయ్య యాదవ్, నాగరాజు చారి, వీరేశం, కుట్టి గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పెద్దోళ్ల రమేష్, కందకట్ల సుధాకర్ రెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**కథలాపూర్, జూన్ 3 (ప్రజాతీర్పు)**

కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో స్థానిక ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఆధ్వర్యంలో బుధవారం బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గ్రామంలో ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల విశిష్టతను వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. అలాగే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపకుండా ప్రభుత్వ విద్యాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లోకిని శ్రీనివాస్, వసంత, గ్రామ సర్పంచ్ ముదాం రవీందర్, ఉప సర్పంచ్ చిట్యాలి మల్లయ్య, వనతడుపుల రవికుమార్, శేఖర్‌రావు, గాంధారి శ్రీనివాస్, ముంజ వెంకటేష్, వంశీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## శిల్పారామం లో రెండవ రోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు....

**శేరిలింగంపల్లి, జూన్ 03 ప్రజా తీర్పు**



శిల్పా రామం మాదాపూర్ లో రెండవ రోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు సందర్భంగా బుధవారం సృజన జాతీయ కల్చర్ మరియు లిటరరీ ఆర్గనైజషన్ చైర్మన్ శ్రీమతి అంజనా చౌదరి అర్ధనారీశ్వరం కుమారి శ్రీ నర్తన , శ్రీ పల్లవి బృందం లావని నృత్యం, శ్రీ వేదాంత బృందం కర్మ నృత్యం, లంబాడా నృత్యం కుమారి నిధి బృందం, శ్రీమతి శ్రీ సంధ్య రాణి పవన్ బృందం పేరిణి లాస్యం, శైల నృత్యం శ్రీ తెక్రం బృందం, సింహనందిని నృత్యం శ్రీ రిత్విక్ వెంకట్ డ కుమారి ఛార్మి వెంకట్ లు ప్రదర్శించి మెప్పించారు, శ్రీమతి అంజనా చౌదరి కళాకారులందరిని సత్కరించారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020